కాంగ్రెస్ పార్టీని, ఎంపీలను

## కెసిఆర్ అవమానపరుస్తూ మాట్లాడటం సహేతుకం కాదు : మల్లు రవి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్ర ప్రతిపక్ష నాయకులు కె.చంద్రశేఖర్‌రావు ఇష్టం వచ్చినట్టుగా కాంగ్రెస్ పార్టీని, కాంగ్రెస్ ఎంపిలను అవమాన పరుస్తూ మాట్లాడటం సహేతుకం కాదని తెలంగాణ ఎంపిల ఫోరం కన్వీనర్ డాక్టర్ మల్లు రవి ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి ఎంపి తేజస్వి సూర్య పార్లమెంట్‌లో మాట్లాడుతూ తెలంగాణ–ఆంధ్ర విడిపోవటం విభజనను ఇండియా–పాకిస్తాన్‌తో పోల్చుతూ మాట్లాడినప్పుడు పార్లమెంట్‌లో తాను తెలంగాణ ఎంపిల కన్వీనర్‌గా, తెలంగాణ ఎంపిగా దానిని అడ్డుకుని 'ఆ మాటను ఉపసంహరించుకోవాలి' అని డిమాండ్ చేసినట్లు తెలిపారు. తేజస్వీ నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలను అవమాన పరుస్తూ మాట్లాడడం గర్హనీయమని, పార్లమెంటరీ వ్యవస్థలో ఏ రకంగా బిల్లు పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలో ఆ రకంగానే చేశారని ఒక ప్రకటనలో ఆయన స్పష్టం చేశారు. సభలో తాను మాట్లాడిన వెంటనే కిషన్ రెడ్డి స్పందిస్తూ తెలంగాణాపై తేజస్వి సూర్య మాట్లాడిన అంశాలకు విషయాన్ని చేస్తూ మాట్లాడారని ఆయన విమర్శించారు. ఒక తెలంగాణ ఎంపిగా, మంత్రిగా తేజస్వీ మాటలను ఉండి కిషన్ రెడ్డి ఖండించకపోగా మద్దతు తెలిపినందుకు ఆయన కూడా క్షమాపణ కూడా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సభలో జరిగిన విషయాలను కెసిఆర్ తెలుసుకోకుండా మాట్లాడడాన్ని ఆయన విజ్ఞతకే వదిలివేస్తున్నామన్నారు. తాము వెధవలమా కాదా? అట్లా మాట్లాడే వారిని ఏమనాలనేది ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు.



## మే 21 నుండి జూన్ 1 వరకు సరస్వతీ అంత్య పుష్కరాలు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** సరస్వతీ అంత్య పుష్కరాలాను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. సచివాలయంలోని ఐటి, పరిశ్రమల శాఖల మంత్రి డి. శ్రీధర్ బాబు తో కలసి సరస్వతి అంత్య పుష్కరాలు పోస్టర్, అధికారిక టీజర్‌ను కొండా సురేఖ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఈ సరస్వతీ అంత్య పుష్కరాలను మే 21 నుంచి జూన్ 1 వరకు 12 రోజుల పాటు కాళేశ్వరంలో నిర్వహిస్తున్నట్లు అన్నారు. పుష్కరాలకు 30.63 కోట్లతో 162 అభివృద్ధి పనులను చేపట్టామని తెలిపారు. భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో భక్తులు పుష్కర స్నానం, స్వామి దర్శనం చేసుకొనే విధంగా ఏర్పాట్లు చేయాలని, అన్ని శాఖల సమన్వయంతో పని చేయాసని అధికారులను కోరారు. ఈ అంత్య పుష్కరాలకు 30 లక్షల భక్తులు ఈ పుష్కరాలకు వస్తారని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. శ్రీధర్ బాబు మాట్లాడుతూ సరస్వతీ పుష్కరాలను భక్తులకు విస్తృత ఏర్పాట్లు చేయాలని అన్నారు. 10 రోజుల ముందే పుష్కరాల పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ సమస్య కలగకుండా పోలీసు యంత్రాంగం, ఇతర శాఖల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి పుష్కరాలను విజయవంతం చేయాలని కోరారు.

### నటి అషు రెడ్డి పిటిషన్‌పై విచారణ వాయిదా

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఎన్ఆర్ఐ వ్యాపారవేత్తను వివాహం చేసుకుంటానని మోసం చేశారంటూ నమోదైన క్రిమినల్ కేసును కొట్టివేయాలంటూ నటి అషు రెడ్డి, ఆమె తల్లి యశోదరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. ఈ వ్యవహారాన్ని జస్టిస్ జె. శ్రీనివాసరావు బుధవారం విచారించారు. మరిన్ని వివరాల కోసం అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోరిన గడువు మేరకు విచారణను మే 4కి వాయిదా వేశారు. పిటిషనర్ల తరపు న్యాయవాది వాదిస్తూ, ఆశు రెడ్డిపై ఎన్ఆర్ఐ ధర్మేంద్ర తండ్రి సత్యనారాయణమూర్తి చేసిన ఆరోపణలను ఖండించారు. పెళ్లి ప్రతిపాదన పేరుతో ఎలాంటి మోసం చేయలేదని వాదించారు.

## పది ఫలితాల్లో బిసి గురుకుల విద్యార్థుల విజయదుందుభి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** మహాత్మా జ్యోతిబాపూలే బిసి గురుకుల సంస్థ విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలను సాధించి విజయఢాంకా మోగించారు. అత్యధిక మార్కులు 588 ఇద్దరు బాలికలు నితీషా, శ్రీనిధి సాధించగా, 587 మార్కులు సాయి మనోజ్ రెడ్డి, లాస్య సాధించి తమ ప్రతిభను చాటారు. ఈ ఏడాది బిసి గురుకుల విద్యార్థులు 98.99 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్ర సగటు కంటే 4.84 ఎక్కువ ఉత్తీర్ణత శాతం నమోదు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 294 పాఠశాలల నుంచి 204 పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయి. 60 విద్యార్థులు 580 కంటే ఎక్కువ మార్కులు సాధించగా 570 కంటే ఎక్కువ మార్కులు 364 మంది విద్యార్థులకు రాగా, 560 కంటే ఎక్కువ మార్కులు 1061 మంది విద్యార్థులు సాధించి తమ ప్రతిభను చాటారు. 3598 మంది విద్యార్థులు 90శాతం పైగా మార్కులతో తమ సత్తా చాటారు. ఈ ఏడాది 19,245మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 19,047 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. వారిలో 9,093 మంది బాలురు, 9,954 మంది బాలికలు ఉన్నారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, బోధనా సిబ్బందిని బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్య కార్యదర్శి బాల మాయాదేవి, బిసి గురుకుల సోసైటీ కార్యదర్శి బడుగు సైదులు అభినందించారు.



## పంటల కొనుగోలు నిలిచిపోయింది

కెటిఆర్ ఆరోపణ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్ర వ్యాప్తంగా పంటల కొనుగోలు దాదాపు పూర్తిగా నిలిచిపోయిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు ఆరోపించారు. కల్వకుర్తికి చెందిన కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బుధవారం కెటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ ధాన్యం,మొక్కజొన్న, జొన్నల కొనుగోలు కేంద్రాలు పూర్తిగా తెరవడం లేదని, ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు కేటాయించలేదన్నారు. ధాన్యం సేకరిస్తే బోనస్ ఇవ్వాల్సి వస్తుందనే ఉద్దేశంతోనే రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. రైతుల ధాన్యం రోడ్ల పైన వానలకు తడిసి పోతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ప్రజలు అన్ని రంగాల్లో మోసపోయారని కెటిఆర్ ఆరోపించారు.

రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు జరగడం లేదని

# హరీశ్‌రావు తప్పుడు ప్రచారం

ప్రభుత్వ విప్ వేముల వీరేశం



**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు జరగడం లేదని హరీష్ రావు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అబద్దాలు చెప్పి రైతులను గందరగోళ పర్చడమే హరీష్ రావు ఉద్దేశమని ప్రభుత్వ విప్ వేముల వీరేశం అన్నారు. అబద్దాల పునాదుల మీద హరీష్ రావు రాజకీయాలు చేస్తున్నారని, ఆయన లాంటి నీచ రాజకీయాలు దేశంలో మరొకరు చేయబోరన్నారు. సిఎల్‌పి మీడియా సెంటర్‌లో బుధవారం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నేత హరీష్ రావు మీడియా దృష్టిలో పడటం కోసమే సిఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని, ఇప్పటికే ప్రభుత్వం 6300 కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటివరకు వరి 7,70,053 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి కనీస మద్దతు ధర కింద రైతులకు రూ.322.86 కోట్లు చెల్లించిందని, మొక్కజొన్న 3,46,121 మెట్రిక్ టన్నులు, శనగలు 30,220 మెట్రిక్ టన్నులు, పొద్దు తిరుగుడు 3,492 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని ఆయన వివరించారు. బిఆర్ఎస్ హయాంలో రైతులకు మంచి జరిగినట్లు చెబుతున్నారని, నల్గొండ జిల్లా మర్రిగూడెంలో రైతులకు ధాన్యం డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందిపెట్టారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పారదర్శకంగా కొనుగోళ్లు జరుగుతున్నాయని, కొనుగోలు చేసిన మూడు రోజులకే రైతులకు చెల్లింపులు చేస్తున్నారని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ హయాంలో కేవలం రైతు బంధు ఇచ్చి అద్భుతం చేశామని చెప్పుకున్నారని, రైతు బంధు మొదలు పెట్టినా అప్పుడు రైతుల ఆత్మహత్యలు ఎందుకు ఆగలేదని ఆయన ప్రశ్నించారు. కెసిఆర్ హయాంలో 6676 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. రైతులను పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందని, బాధ్యతాయుత ప్రతిపక్షంగా నిర్మాణాత్మకమైన సూచనలు ప్రభుత్వానికి ఇస్తే తీసుకునేవాళ్లమని, మీడియాలో ఉండటం కోసం కెటిఆర్, హరీష్ రావు డ్రామాలు ఆడుతున్నారే తప్ప రైతుల పట్ల వారికి చిత్తశుద్ధి లేదన్నారు.

# నేడు డిజిపి శివధర్‌రెడ్డి పదవీ విరమణ

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర డిజిపిగా విధులు నిర్వహించిన బి.శివధర్‌రెడ్డి గురువారం పదవీ విరమణ చేయనున్నారు. ఈ మేరకు తెలంగాణ పోలీసు అకాడమీలో శివధర్ రెడ్డికి వీడ్కోల్ సభ ఏర్పాటు చేశారు. అనంతరం డిజిపి కార్యాలయంలో గౌరవ వందనంగా వాహనంపై ఎక్కించి తాడుతో లాగే సాంప్రదాయం ద్వారా అధికారులు సాగనంపుతారు. ఇందుకు సంబంధించి డిజిపి కార్యాలయంలో ఏర్పాట్లను బుధవారం అధికారులు పర్యవేక్షించారు. తెలంగాణ పోలీస్ వ్యవస్థలో నిబద్ధత, న్యాయం, సాదాసీదా జీవనశైలితో ప్రత్యేక గుర్తింపు పొందిన బి.శివధర్‌రెడ్డి సేవలు రాష్ట్రానికి మార్గదర్శకంగా నిలిచాయి. తన సుదీర్ఘ సేవా కాలంలో ఆయన ప్రజలతో సమానంగా మెలుగుతూ, బాధ్యతాయుత పోలీసింగ్‌కు నిదర్శనంగా నిలిచారు.

రంగారెడ్డి జిల్లాలో జన్మించిన ఆయన, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యాభ్యాసం పూర్తి చేసి ఇండియన్ పోలీస్ సర్వీస్‌లో చేరారు. అసిస్టెంట్ ఎస్‌పిగా ప్రారంభమైన ఆయన సేవలు, ఎస్‌పిగా నల్లగొండ, శ్రీకాకుళం, గుంటూరు, నెల్లూరు జిల్లాల్లో కొనసాగాయి. అనంతరం విశాఖ నగర పోలీస్ కమిషనర్‌గా కూడా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. పనిచేసిన ప్రతి చోట ఆయన ధర్మం, న్యాయం పాటిస్తూ పోలీస్ సిబ్బందిని ప్రోత్సహించారు. ప్రజలతో ఆత్మీయంగా మెలగడం, ప్రతి సమస్యను శ్రద్ధగా వినడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. బాధ్యత ఏదైనా, ప్రాంతం ఏదైనా ఆయన దృష్టి ప్రజా సేవపైనే కేంద్రీకృతమై ఉండేది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఆయన కీలక బాధ్యతలు నిర్వర్తించారు. రాష్ట్ర ఇంటెలిజెన్స్ విభాగంలో ముఖ్యపాత్ర పోషించడంతో పాటు, పోలీసింగ్ వ్యవస్థను బలోపేతం చేయడంలో తనదైన ముద్ర వేశారు. సమాజంలో శాంతి భద్రతలను కాపాడడంలో ఆయన తీసుకున్న నిర్ణయాలు కీలకంగా నిలిచాయి. తీవ్రవాదం, ఉగ్రవాదం వంటి సవాళ్లను సమర్థంగా ఎదుర్కొంటూ, ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇచ్చారు. సేవ, దయ, న్యాయం అనే విలువలతో ఆయన పనిచేయడం పోలీస్ విభాగానికి ఆదర్శంగా నిలిచింది. దాదాపు మూడు దశాబ్దాల సేవ అనంతరం పదవీ విరమణకు చేరుకుంటున్న ఈ సందర్భంలో, బి. శివధర్ రెడ్డి సేవలు తెలంగాణ పోలీస్ చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలుస్తాయని అధికారులు, సహచరులు పేర్కొంటున్నారు.

# బ్లాక్‌చైన్ పేరుతో భారీ మోసం

**కోట్ల రూపాయలు వసూలు చేసి పరారైన రియల్ ఎస్టేట్ వ్యాపారి**

**ప్రజాపక్షం/హైదరాబాద్:** బ్లాక్ చైన్ టోకెన్లు, రియల్ ఎస్టేట్ పెట్టుబడుల పేరుతో అమాయకులను మోసం చేసిన ఘటన హైదరాబాద్‌లో వెలుగుచూసింది. బాధితుడి ఫిర్యాదు మేరకు సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సిసిఎస్) పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జన జ్యోతి పరివార్ రియల్ ఎస్టేట్ యజమాని సురినేని సతీష్ రావు తనను, ఇతరులను మోసగించినట్లు ఖమ్మం జిల్లా వాసి కుంచం హరికుమార్ ఫిర్యాదులో ఆరోపించారు. 2023 అక్టోబర్‌లో పరిచయమైన సతీష్ రావు, యాదాద్రి, ఆలేరు, రాజపేట్ ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు విజయవంతంగా నిర్వహిస్తున్నానని నమ్మబలికాడు. అతను జిబికె ఎపివై అనే బ్లాక్ చైన్ టోకెన్ ప్రాజెక్ట్‌ను పరిచయం చేస్తూ, ఇది దుబాయ్‌కి సంబంధించినదని, ప్రస్తుతం టోకెన్ ధర రూ.4 ఉండగా రెండు సంవత్సరాల్లో రూ.80 లకు పెరుగుతుందని హామీ ఇచ్చాడు. ప్రతి 3 సెకన్లకు బోనస్ వస్తుందని, ఆ మొత్తాన్ని నేరుగా బ్యాంక్ ఖాతాలకు తీసుకోవచ్చని చెప్పి ఆకర్షించాడు. ఇంకా 365, 400, 750 రోజుల పెట్టుబడి పథకాలతో 100 శాతం నుంచి 120 శాతం వరకు లాభాలు వస్తాయని పేర్కొన్నాడు. టోకెన్ ఆదాయంతో ఉచితంగా రియల్ ఎస్టేట్ ప్లాట్లు పొందవచ్చని, బ్యాంక్ లోన్లు తీసుకుని పెట్టుబడి పెట్టినా బోనస్‌తో తిరిగి చెల్లించవచ్చని నమ్మబలికాడు. ఈ హామీలకు ఆకర్షితుడైన హరికుమార్ సుమారు రూ.55 లక్షలు అప్పులు తీసుకుని, ప్లాట్లు అమ్ముకుని పెట్టుబడి పెట్టాడు. అదనంగా మరో 9 మంది బాధితులు కలిసి సుమారు రూ.1.23 కోట్ల వరకు పెట్టుబడులు పెట్టినట్లు ఫిర్యాదులో తెలిపారు. డబ్బు చెల్లించిన వెంటనే యాప్‌లో కాయిన్లు చూపించిన సతీష్ రావు, తర్వాత స్కామర్ టోకెన్లు అమ్మడంతో ధర పడిపోయింది అంటూ మరింత పెట్టుబడి పెట్టాలని ఒత్తిడి చేశాడు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లో కూడా కోట్ల రూపాయల వ్యాపారం చేసినట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



ఐ అండ్ పిఆర్ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ ముకుంద రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి, సమస్యలు వివరించిన తెలంగాణ రాష్ట్ర వీడియో జర్నలిస్టు అసోసియేషన్ నూతన కమిటీ ప్రెసిడెంట్ నండూరి హరీష్, జనరల్ సెక్రెటరీ సన్నీ, వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ జనార్దన్ రెడ్డి, ట్రెజరర్ విజయ్.



## అవినీతి నిరోధక చర్యల్లో తెలంగాణ ఎసిబి రికార్డు: ఎసిబి డిజి చారు సిన్హా

**ప్రజాపక్షం/హైదరాబాద్:** అవినీతి నిరోధక చర్యల్లో తెలంగాణ ఎసిబి మరోసారి రికార్డు సృష్టించింది. 2026 తొలి త్రైమాసికం (జనవరి మార్చి)లో గత పదేళ్లలో ఇదే కాలంలో నమోదైన కేసుల కంటే అత్యధిక కేసులు నమోదు చేసి దర్యాప్తు జరిపినట్లు వెల్లడైంది. ఎసిబి డైరెక్టర్ జనరల్ చారు సిన్హా బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ వివరాలు వెల్లడయ్యాయి. ఈ సందర్భంగా అధికారుల పనితీరును విశ్లేషిస్తూ, అవినీతి వ్యతిరేక పోరాటంలో సిబ్బంది చూపిన నిబద్ధత, ప్రొఫెషనలిజాన్ని ఆమె ప్రశంసించారు. సమీక్ష అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి రివార్డ్ మేళా ద్వారా సత్కారాలు అందజేశారు. వారి కృషి ఫలితంగానే అవినీతి కేసుల గుర్తింపు, విచారణలో గణనీయమైన పురోగతి సాధ్యమైందని డిజి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవినీతి దేశాన్ని లోపలినుంచి బలహీనపరుస్తుంది అని పేర్కొంటూ, అధికారులు మరింత కట్టుదిట్టంగా పనిచేసి ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. పారదర్శక పాలన కోసం నిష్పాక్షిక, సమగ్ర దర్యాప్తు అత్యవసరమని ఆమె స్పష్టం చేశారు. ముందుకు కూడా ఇదే ఉత్సాహంతో పని చేస్తూ, సామర్థ్యవృద్ధి కార్యక్రమాలను కొనసాగించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశం రివార్డ్ మేళా ద్వారా ఎసిబి యూనిట్లలో మరింత చైతన్యం పెంపొందించడం లక్ష్యంగా ఉందని అధికారులు తెలిపారు. 2026లో సాధించిన వేగాన్ని కొనసాగిస్తూ, అవినీతిపై కఠిన చర్యలు తీసుకోవడంలో ఎసిబి ముందంజలో ఉంటుందని ఈ సందర్భంగా చారు సిన్హా స్పష్టం చేశారు.

# ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో కఠిన చర్యలు

ఏడాదిలో 1275 కేసులు 2298 మంది అరెస్టు : షానవాజ్ ఖాసీం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం గత ఏడాది కాలంలో భారీ స్థాయిలో ప్రత్యేక డ్రైవ్‌లు, తనిఖీలు నిర్వహిస్తూ గణనీయమైన ఫలితాలను సాధించింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌గా పనిచేసిన షానవాజ్ ఖాసీ తనదైన శైలిలో కఠిన చర్యలు చేపట్టి విభాగానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారు. 2025 మే 1 నుంచి 2026 ఏప్రిల్ 30 వరకు ఆయన డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు. విధుల్లో చేరిన తొలి రోజు నుంచే ప్రతిరోజూ ఉదయం జూమ్ సమావేశాల ద్వారా జిల్లా అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ, క్రైమ్ కంట్రోల్‌పై దృష్టి సారించారు. స్టేట్ టాస్క్‌ఫోర్స్ బృందాలతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి, వారి పనితీరును పర్యవేక్షించారు. డ్రగ్స్ నియంత్రణ, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ (ఎన్‌డిపిఎల్) అరికట్టడం, గంజాయి రవాణా, వినియోగంపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు పొందించారు. నెలవారీగా ఎన్‌డిపిఎల్, ఎన్‌డిపిఎస్, నాటుసారా తయారీ, విక్రయాలపై కట్టుదిట్టమైన నిఘా కొనసాగించారు.



**ఎన్‌డిపిఎస్ కేసుల్లో భారీ చర్యలు**

ఏడాదిలో ఎన్‌డిపిఎస్ చట్టం కింద గంజాయి, హషీష్ ఆయిల్, హెరాయిన్, కోకైన్, ఎండిఎంఎ, ఎల్ఎస్‌డి వంటి మత్తు పదార్థాలకు సంబంధించి 1275 కేసులు నమోదు చేసి, 2298 మందిని అరెస్టు చేశారు. 585 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌డిపిఎల్ కింద 1148 కేసులు నమోదు చేసి 410 మందిని అరెస్టు చేయగా, 1148 లీటర్ల మద్యాన్ని సీజ్ చేశారు. అదేవిధంగా అనుమతి లేకుండా మద్యం విక్రయించిన 3910 మందిపై 4074 కేసులు నమోదు చేసి, 19,492 లీటర్ల లిక్కర్, 14,458 లీటర్ల బీరును స్వాధీనం చేసుకున్నారు.

**నాటుసారా, గుడుంబాపై స్పెషల్ డ్రైవ్**

నాటు సారా తయారీ, రవాణా, విక్రయాలపై 15,372 కేసులు నమోదు చేసి, 3.68 లక్షల కిలోల నల్ల బెల్లం, 66,097 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు.

స్పెషల్ డ్రైవ్‌లలో భాగంగా 98 కేసుల్లో 126 మందిని అరెస్టు చేసి, 428 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. మెదక్ నర్సాపూర్‌లో రూ.40 లక్షల విలువైన 783 మద్యం బాటిళ్లను పట్టుకోవడం, సూర్యాపేట్ జిల్లా హుజూర్‌నగర్‌లో నకిలీ మద్యం తయారీ రాకెట్‌ను ఛ

**ప్రత్యేక ఆపరేషన్లలో కీలక విజయాలు**

స్పెషల్ డ్రైవ్‌లలో భాగంగా 98 కేసుల్లో 126 మందిని అరెస్టు చేసి, 428 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. మెదక్ నర్సాపూర్‌లో రూ.40 లక్షల విలువైన 783 మద్యం బాటిళ్లను పట్టుకోవడం, సూర్యాపేట్ జిల్లా హుజూర్‌నగర్‌లో నకిలీ మద్యం తయారీ రాకెట్‌ను ఛేదించడం ప్రధాన విజయాలుగా నిలిచాయి. అలాగే ఇతర రాష్ట్రాల్లో ఉన్న నిందితులను పట్టుకురావడం, పాల్వంచలో గంజాయితో పాటు బుల్లెట్లు స్వాధీనం చేసుకోవడం వంటి చర్యలు ఎక్సైజ్ చరిత్రలో ప్రత్యేకంగా నిలిచాయి.

**సంతృప్తినిచ్చిన విధులు: షానవాజ్ ఖాసీం**

ఈ సందర్భంగా షాన్‌వాజ్ ఖాసీం మాట్లాడుతూ, డ్రగ్స్ నియంత్రణ, అక్రమ మద్యం అరికట్టడంలో మా బృందం సమిష్టిగా పని చేసి మంచి ఫలితాలు సాధించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నాం అని తెలిపారు. బదిలీకి ముందు ఏడాది కాలంలో చేపట్టిన చర్యలు ఎక్సైజ్ విభాగంలో ఆయన ముద్రగా నిలిచాయని అధికారులు పేర్కొంటున్నారు.



హైదరాబాద్ ఐసిసిసిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర నూతన డిజిపిగా నియమితులైన సి.వి.ఆనంద్.



## మహిళా స్వయం సహాయక బృందాల అభ్యున్నతికి పారదర్శకత, ఆర్థిక క్రమ శిక్షణ కీలకం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** లావాదేవిల్లో పారదర్శకత, ఆర్థిక క్రమ శిక్షణనే మహిళా స్వయం సహాయక బృందాల అభ్యున్నతికి కీలకమని రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. బ్యాంకు రుణాలను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లోని బిఆర్‌కె భవన్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి సీతక్క, సెర్ప్ సిఇఒ దివ్యా దేవర రాజన్‌తో కలిసి సిబిఒ ఆడిటర్లకు ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేశారు. గ్రామీణ పేదరిక నిర్మూలనలో భాగంగా ఎస్‌హెచ్‌జిలు, విఒలు, మండల సమాఖ్యల్లో ఆర్థిక పారదర్శకతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్టు మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సెర్ప్ ప్రతినిధులు ,సిబిఒ ఆడిటర్లు పాల్గొన్నారు.



విద్యార్హత లేదా వృత్తిలో అనుభవం ఏ ఒక్కటి ఉన్నా

## మండల స్థాయి అక్రెడిటేషన్

కలెక్టర్లకు మీడియా అకాడమీ, ఐ అండ్ పిఆర్ కమిషనర్ ఆదేశాలు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** మండల స్థాయిలో అక్రెడిటేషన్ కార్డుల జారీ కోసం ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం విద్యార్హత లేదా వృత్తిలో అనుభవం రెండింటిలో ఏ ఒక్కటి ఉన్నా అక్రెడిటేషన్ కార్డు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమి, రాష్ట్ర అక్రెడిటేషన్ కమిటీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ముకుందరెడ్డి సంబంధిత అధికారులు, జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాల్లో అక్రెడిటేషన్ కార్డుల జారీలో ఎదురవుతున్న కొన్ని సమస్యలను తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియుడబ్ల్యుజె) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ బుధవారం హైదరాబాద్‌లోని సమాచార భవన్‌లో జరిగిన సమావేశంలో కమిటీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి, కమిషనర్ ముకుందరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. మండల స్థాయిలో అక్రెడిటేషన్ కార్డుల జారీ కోసం విద్యార్హత, వృత్తిలో అనుభవం రెండూ అవసరమని కలెక్టర్లు నిబంధన పెట్టారనే విషయాన్ని పలు జిల్లాల జర్నలిస్టులు తెలియజేసిన విషయాలను విరాహత్ వివరించారు. అలాగే మండల స్థాయి అక్రెడిటేషన్ కార్డుకు కూడా సిఎ సర్టిఫికెట్ సమర్పించాలనే నిబంధనను సవరించేందుకు చర్యలు చేపడతామని వారు హామీ ఇచ్చినట్లు విరాహత్ అలీ ఒక ప్రకటనలో తెలిపారు.

### పది ఫలితాల్లో గిరిజన సంక్షేమ గురుకుల విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (టిజిటిడబ్ల్యుఆర్ఇఐఎస్) ఎస్ఎస్‌సి పరీక్ష ఫలితాలు 2025 26లో అద్భుతమైన ఫలితాలు సాధించింది. విద్యాపరమైన నైపుణ్యం, విద్యార్థుల విజయానికి తన నిబద్ధతను పునరుద్ఘాటించింది. టిజిటిడబ్ల్యుఆర్ఇఐఎస్ మొత్తం 98.86 ఉత్తీర్ణత శాతం సాధించిందని, ఇది రాష్ట్ర సగటు కంటే గణనీయంగా ఎక్కువ, గత సంవత్సరం కంటే 0.78 శాతం ఎక్కువ సాధించిందని తెలిపారు. అత్యధిక మార్కులు సిర్పూర్ కోమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన బి. అక్షయ 587 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. 534 మంది విద్యార్థులు 90 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించారని, మొత్తం ఉత్తీర్ణత శాతం, సంస్థ పనితీరు రెండింటిలోనూ స్థిరమైన అభివృద్ధి కనిపించిందని వెల్లడించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్, సంక్షేమ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, కార్యదర్శి కె. సీతా లక్ష్మి విద్యార్థులు, ఉపాధ్యాయులు, నిర్వాహకులను వారి ప్రశంసనీయమైన పనితీరుకు అభినందించారు.

## ఢిల్లీ హైకోర్టు ఆన్‌లైన్ విచారణలో అశ్లీల దృశ్యాల కలకలం..




నిలిచిపోయిన కోర్టు కార్యకలాపాలు

**న్యూఢిల్లీ :** నేటి కాలంలో సాంకేతికత ఎంత ఉపయోగపడుతుందో, అదే స్థాయిలో దుర్వినియోగం అవుతుందనేందుకు తాజా ఉదాహరణ ఢిల్లీ హైకోర్టులో చోటుచేసుకుంది. చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని బెంచ్ ముందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణ జరుగుతుండగా ఒక వికృత ఘటన వెలుగు చూసింది. వర్చువల్ విచారణ సందర్భంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఒక ఆగంతకుడు అశ్లీల వీడియోను ప్లే చేయడంతో కోర్టు కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలిగింది. ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ, జస్టిస్ తేజస్ కారియాలతో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం ఉదయం తన విచారణలను కొనసాగిస్తోంది. సప్లిమెంటరీ లిస్ట్‌లోని కేసులను పరిశీలిస్తున్న సమయంలో, వర్చువల్ మీటింగ్‌లోకి ప్రవేశించిన ఒక వ్యక్తి ఒక్కసారిగా అశ్లీల కంటెంట్‌ను స్క్రీన్ షేర్ చేశాడు. సదరు వ్యక్తి 'Shitjeet Sighn' అనే పేరుతో లాగిన్ అయినట్టు గుర్తించారు. విచారణ సమయంలో స్క్రీన్ మీద అశ్లీల వీడియో ప్లే కావడంతో షాక్‌కు గురైన కోర్టు సిబ్బంది వెంటనే వర్చువల్ లింక్‌ను నిలిపివేశారు. కొంత సమయం తర్వాత విచారణను తిరిగి ప్రారంభించగా, అదే వ్యక్తి మళ్లీ ప్రవేశించి రెండోసారి, ఆపై మూడోసారి కూడా అశ్లీల దృశ్యాలను ప్రదర్శించాడు. ఈ గందరగోళం మధ్య బ్యాక్‌గ్రౌండ్‌లో ఒక స్వరం వినిపించింది. 'ఇది అమెరికా నుండి జరుగుతున్న హ్యాకింగ్. వెంటనే మీటింగ్‌ను ఆపేయండి. తిరిగి దీన్ని ఆన్ చేయకండి. మీరు హ్యాక్ చేయబడ్డారు' అని ఆ వాయిస్ హెచ్చరించింది. దీంతో పరిస్థితిని తీవ్రంగా పరిగణించిన చీఫ్ జస్టిస్, వర్చువల్ ప్రొసీడింగ్స్‌ను పూర్తిగా నిలిపివేశారు. న్యాయవ్యవస్థలో పారదర్శకత, సమయ పాలన కోసం ప్రవేశపెట్టిన వర్చువల్ విచారణలపై ఇటువంటి దాడులు జరగడం ఇదే మొదటిసారి కాదు. గతంలోనూ సుప్రీంకోర్టు, ఇతర హైకోర్టుల విచారణల్లో ఇలాంటి అవాంతరాలు ఎదురయ్యాయి. ఈ విషయాన్ని కోర్టు తీవ్రంగా పరిగణించి, దీనిపై దర్యాప్తునకు ఆదేశించినట్లు సమాచారం. అశ్లీల కంటెంట్‌ను ప్రదర్శించిన వ్యక్తిని గుర్తించేందుకు సైబర్ క్రైమ్ విభాగం రంగంలోకి దిగింది.

# నికోబార్ ప్రాజెక్టు అదిపెద్ద కుంభకోణం

**దేశ సహజ, గిరిజన వారసత్వ సంపదకు వ్యతిరేకంగా జరుగుతున్న అత్యంత ఘోరమైన నేరాలలో కూడా ఒకటి**

**•అభివృద్ధి ముసుగులో జరుగుతున్న విధ్వంసం • లోకసభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ మండిపాటు**

**శ్రీ విజయపురం :** అండమాన్ నికోబార్ దీవులల్లో చేపట్టిన గ్రేట్ నికోబార్ ప్రాజెక్టుపై లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. క్యాంప్‌బెల్ బే వద్ద చేపట్టిన గ్రేట్ నికోబార్ ప్రాజెక్ట్ 'దేశ సహజ, గిరిజన వారసత్వ సంపదకు వ్యతిరేకంగా జరుగుతున్న అతి పెద్ద కుంభకోణాలలో ఒకటని, అదే విధంగా అత్యంత ఘోరమైన నేరాలలో కూడా ఒకటని విమర్శించారు. ఈ ప్రాజెక్ట్ వల్ల 160 చదరపు కిలోమీటర్ల వర్షారణ్యంలో లక్షలాది చెట్లను నరికివేయాల్సి వస్తుందని, ఇది అభివృద్ధి ముసుగులో జరుగుతున్న విధ్వంసం అని రాహుల్ గాంధీ అభివర్ణించారు. ఈ విషయాన్ని తాను పార్లమెంటులో లేవనెత్తుతానని ఆయన తెలిపారు. 'నేను గ్రేట్ నికోబార్ అంతటా పర్యటించాను. నా జీవితంలో నేను చూసిన అత్యంత అసాధారణమైన అడవులు ఇవి. జ్ఞాపకానికి అందని పురాతనమైన చెట్లు. పెరగడానికి తరతరాలు పట్టిన అడవులు. ఈ ద్వీపంలోని ప్రజలు ఆదివాసీ వర్గాలు, వలసదారులు ఇద్దరూ కూడా అంతే అందమైనవారు. కానీ వారికి చట్టబద్ధంగా దక్కాల్సిన దానిని దోచుకుంటున్నారు' అని రాహుల్ గాంధీ మండిపడ్డారు. ప్రభుత్వం ఇక్కడ చేస్తున్న దానిని 'ప్రాజెక్ట్' అని పిలుస్తోందని, అయితే తాను చూసింది ప్రాజెక్టు కాదన్నారు. అది లక్షలాది చెట్లతో గొడ్డలి వేటకు సిద్ధంగా ఉన్నదని, 160 చదరపు కిలోమీటర్ల వర్షారణ్యం విధ్వంసం కానుంది. ప్రజల ఇళ్లను లాక్కుంటూ వారిని నిర్లక్ష్యం చేయడం అభివృద్ధి కాదు. ఇది అభివృద్ధి అనే ముసుగులో జరుగుతున్న విధ్వంసం' అని ఆయన ఉద్ఘాటించారు. అందువల్ల తాను సూటిగా చెబుతాను, చెబుతూనే ఉంటానన్నారు. గ్రేట్ నికోబార్‌లో జరుగుతున్నది మన జీవితకాలంలో ఈ దేశ సహజ, గిరిజన వారసత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న అతిపెద్ద కుంభకోణాలలో, అత్యంత ఘోరమైన నేరాలలో ఒకటని, దీనిని ఆపాలన్నారు. తాను చూసినదాన్ని భారతీయులు కూడా చూడాలని ఎంచుకుంటే, దీనిని ఆపవచ్చని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. ట్రాన్స్‌షిప్‌మెంట్ టెర్మినల్, పవర్ ప్లాంట్, టౌన్‌షిప్‌తో కూడిన ఈ రూ. 81,000 కోట్ల ప్రాజెక్ట్, సముద్ర వాణిజ్యం, అనుసంధానం, భద్రతను పెంపొందిస్తుందని, తద్వారా దేశ భౌగోళికవ్యూహాత్మక, ఆర్థిక ప్రయోజనాలను ప్రోత్సహించడంలో ఇది ఒక శక్తి గుణకంగా పనిచేస్తుందని కేంద్రం చెబుతోంది. సోషల్ మీడియాలో ఒక వీడియో సందేశంలో రాహుల్ మాట్లాడుతూ 'ఈ ద్వీపంలో నివసించే ప్రతి ఒక్కరూ ఈ ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్నారు, కానీ వారిని ఈ ప్రాజెక్టు గురించి అడగలేదు, తమ భూమికి ఎలాంటి పరిహారం లభిస్తుందో వారికి తెలియదు. ప్రభుత్వం నేను ఇక్కడికి రావడం ఎందుకు ఇష్టపడలేదో, నన్ను ఇక్కడికి రాకుండా ఆపడానికి ప్రభుత్వం ఎందుకంత కసరత్తు చేసిందో ఇప్పుడు నాకు అర్థమైంది' అని అన్నారు. ఇది 'భారీ దొంగతనం' అని అభివర్ణించారు, ఈ విషయాన్ని పార్లమెంటులో లేవనెత్తమని ద్వీపవాసులు తనను కోరారని చెప్పారు. తాను ఆ పనిని సంతోషంగా చేస్తాను... ఈ విషయాన్ని యావత్ దేశానికి, ముఖ్యంగా యువతకు చెప్పాలన్నారు. ఎందుకంటే ఇదే మీ భవిష్యత్తు. ఇది బహుశా ఇప్పటి వరకు జరిగిన అతిపెద్ద కుంభకోణాలలో ఒకటి, భారతీయ ఆస్తికి, పర్యావరణ ఆస్తికి సంబంధించిన అతిపెద్ద దొంగతనాలలో ఒకటి అని ఆయన అన్నారు. మంగళవారం, గాంధీ ఈ ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్న గిరిజన నాయకులను కలవడానికి నికోబార్ జిల్లాలోని క్యాంప్‌బెల్ బేకి వెళ్లారు. గిరిజన వర్గాలలోని ఒక వర్గం, కేంద్ర ప్రభుత్వం పారదర్శకత లోపించిందని, పర్యావరణపరమైన నష్టాలు ఉన్నాయని, గిరిజన హక్కులను నిరంతరం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపిస్తోంది. 26న అండమాన్ నికోబార్ దీవులకు చేరుకున్న గాంధీ, ఈ కేంద్రపాలిత ప్రాంతంలో కార్పొరేట్ ప్రభావాన్ని విమర్శించారు. అలాగే, అభివృద్ధిలో కార్పొరేట్ ప్రయోజనాల కంటే స్థానిక అవసరాలకే ప్రాధాన్యత ఇవ్వాలని నొక్కి చెప్పారు. తన పర్యటన సందర్భంగా, ఆయన నికోబరీస్ గిరిజన వర్గ సభ్యులతో ముచ్చటించారు. అలాగే, స్థిరపడిన వారి వర్గ సభ్యులను కూడా కలిశారు. ఆయన ఇందిరా పాయింట్‌ను సందర్శించి, దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీకి నివాళులర్పించారు. ప్రతిపాదిత ప్రాజెక్టు కారణంగా తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గిరిజన వర్గాలు ఆరోపించాయి. తమ సమస్యలను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



## పాక్‌కు సిగ్గుమాలిన క్లీన్‌చిట్ ఇస్తారా?

**రక్షణశాఖమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌పై కాంగ్రెస్ ఫైర్**



**న్యూఢిల్లీ :** రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌పై కాంగ్రెస్ తీవ్రంగా మండిపడింది. బిష్కెక్‌లో జరిగిన ఎస్‌సిఒ సమావేశంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాకిస్థాన్‌కు సిగ్గుమాలిన క్లీన్ చిట్ ఇచ్చారని ఆయన చేసిన దిగ్భ్రాంతికరమైన వ్యాఖ్యలు దేశ వ్యతిరేకమైనవని కాంగ్రెస్ ఆరోపించింది. పాకిస్థాన్‌కు సంబంధించి ఈ కొత్త వైఖరి అంతా అమెరికాను 'బుజ్జగించడం', చైనాకు 'ప్రణాళికాబద్ధమైన లొంగుబాటు' అనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విధానంలో భాగమేనని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ కూడా ఆరోపించారు. బిష్కెక్‌లో సింగ్ ప్రసంగిస్తున్న ఒక వీడియో క్లిప్‌ను రమేష్ ఎక్స్‌లో షేర్ చేశారు. అందులో సింగ్, 'ఉగ్రవాదానికి జాతీయత గానీ, మత సిద్ధాంతం గానీ లేదని మనం మర్చిపోకూడదు. నిజమైనా, ఊహాజనితమైనా ఏ ఫిర్యాదు కూడా ఉగ్రవాదానికి, మానవతా నష్టానికి సాకుగా మారదు' అని అన్నారు. దీనిపై రమేష్ స్పందిస్తూ రక్షణ మంత్రి, స్పష్టంగా ప్రధానమంత్రి ఆమోదంతో, ఆయన ఆదేశాల మేరకు, బిష్కెక్‌లో ప్రసంగిస్తూ పాకిస్థాన్‌కు సిగ్గుమాలిన క్లీన్ చిట్ ఇచ్చారు. పాకిస్తాన్ ఉగ్రవాదానికి కేంద్రం కాదా? అని రమేష్ ప్రశ్నించారు. భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకుని పాకిస్తాన్‌లో ఉగ్రవాద శిబిరాలు లేవా? పాకిస్తాన్‌లో భారత్‌కు వ్యతిరేకంగా భావజాల ప్రచారం జరగడం లేదా? ముంబయి, పహల్గామ్ ఉగ్రదాడులను పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రవాదులే సూత్రధారులుగా చేసి, అమలు చేయలేదా? అని ఆ కాంగ్రెస్ నాయకుడు అన్నారు. '2020 జూన్ 19న చైనాకు ప్రధాని ఇచ్చిన విచిత్రమైన క్లీన్ చిట్ ఎంత దేశద్రోహమో, రక్షణ మంత్రి చేసిన దిగ్భ్రాంతికరమైన ప్రకటనలు కూడా అంతే దేశద్రోహమైనవి' అని ఆయన ఆరోపించారు. బిష్కెక్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) సదస్సులో సింగ్ ప్రసంగిస్తూ, ఉగ్రవాద కేంద్రాలు ఇకపై 'సమంజసమైన శిక్ష' నుండి మినహాయింపు పొందలేవనే భారతదేశపు దృఢ సంకల్పాన్ని ఆపరేషన్ సింధూర్ ప్రదర్శించిందని కూడా అన్నారు. 'ప్రభుత్వ ప్రేరేపిత' సరిహద్దు ఉగ్రవాదాన్ని విస్మరించవద్దని, ఈ ముప్పును ఎదుర్కోవడంలో ఎలాంటి 'ద్వంద్వ ప్రమాణాలకు' తావు ఉండకూడదని సింగ్ ఆ ప్రభావవంతమైన వర్గానికి పిలుపునిచ్చారు.

# రిగ్గింగ్ చేయడానికి బిజెపి యత్నం

**కేంద్ర బలగాలు, ఎన్నికల పరిశీలకులు కాషాయ పార్టీ ఆదేశాల మేరకు పనిచేస్తున్నారు**

**పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆగ్రహం**

**కోల్‌కతా :** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలలో రిగ్గింగ్ చేయడానికి బిజెపి ప్రయత్నిస్తోందని, కేంద్ర బలగాలు, ఎన్నికల పరిశీలకులు కాషాయ పార్టీ ఆదేశాల మేరకు పనిచేస్తున్నారని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బుధవారం ఆరోపించారు. అయితే, టిఎంసిపై ప్రజాగ్రహాన్ని పసిగట్టి గందరగోళం సృష్టించేందుకు ఆమె ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ, బిజెపి మమతా బెనర్జీ ఆరోపణలను తోసిపుచ్చింది. పోలింగ్ జరుగుతున్న తన భవానిపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని పలు పోలింగ్ బూత్‌లను సందర్శించిన బెనర్జీ, ఈ అసెంబ్లీ ఎన్నికలలో అధికారులు ప్రజాస్వామ్య నియమాలను తీవ్రంగా ఉల్లంఘించారని ఆరోపించారు. భవానిపూర్ అసెంబ్లీ నియోజకవర్గం బెనర్జీకి రాజకీయ కంచుకోట కాగా, ఆమె ప్రతిపక్ష నాయకుడు సువేందు అధికారితో ప్రతిష్టాత్మక పోరులో నిమగ్నమై ఉన్నారు. 2021 అసెంబ్లీ ఎన్నికలలో నందిగ్రామ్‌లో ఆయన చేతిలో ఆమె ఓడిపోయారు. ఇప్పుడు జరుగుతున్న ఈ ఎన్నికలు ప్రతీకాత్మక రీమ్యాచ్‌గా పరిగణించబడుతున్నాయి. బిజెపి ఈ ఎన్నికలలో రిగ్గింగ్ చేయాలని చూస్తోందని ఆమె విలేకరులతో అన్నారు. పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికలు శాంతియుతంగా జరుగుతాయని పేర్కొంటూ, ఇక్కడ గూండా రాజ్ ఉందా? అని బెనర్జీ ప్రశ్నించారు. పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల సంబంధిత హింసకు చరిత్ర ఉంది. 2021 అసెంబ్లీ ఎన్నికల తర్వాత జరిగిన హింసాకాండపై కలకత్తా హైకోర్టు సిబిఐ విచారణకు ఆదేశించింది. టిఎంసి కార్యకర్తలు, నాయకులు పోలీసులు, సిపిఎఫ్ సిబ్బంది చేతిలో అఘాయిత్యాలకు గురవుతున్నారని ఆరోపిస్తూ, తమ పార్టీ కార్యకర్తలు చావడానికి సిద్ధంగా ఉన్నారని బెనర్జీ అన్నారు. సాధారణంగా పోలింగ్ రోజున మధ్యాహ్నం తన కాళీఘాట్ నివాసం నుంచి బయటకు వచ్చి మిత్రా ఇన్‌స్టిట్యూషన్ స్కూల్‌లో ఓటు వేసే టిఎంసి అధినేత్రి, ఈసారి ఉదయం 8 గంటల లోపే బయటకు వచ్చి, దక్షిణ కోల్‌కతాలోని చెట్లా ప్రాంతంతో సహా నియోజకవర్గంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఆ తర్వాత ఆమె భవానీపూర్‌లోని చక్రబేరియాలో ఒక పోలింగ్ కేంద్రం వెలుపల కూర్చుని విలేకరులతో మాట్లాడారు. అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, కేంద్ర బలగాలు, పరిశీలకుల ద్వారా పోలింగ్ ప్రక్రియను ప్రభావితం చేయడానికి బిజెపి ప్రయత్నిస్తోందని ఆమె నిందించారు. బయటి నుంచి పలువురు పరిశీలకులు వచ్చి బిజెపి ఆదేశాల మేరకు వ్యవహరిస్తున్నారని, ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి, ఇలా ఓటింగ్ జరగగలదా?' అని బెనర్జీ అన్నారు. ముందుగానే టిఎంసి పార్టీ జెండాలన్నింటినీ తొలగించారని, బయటి వ్యక్తులు పోలింగ్ ప్రక్రియలో జోక్యం చేసుకుంటున్నారని కూడా ఆమె ఆరోపించారు. రాష్ట్రం వెలుపలి నుంచి కొందరు వ్యక్తులు నియోజకవర్గంలో అలజడి సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని, దీనిపై ఎన్నికల సంఘం తక్షణమే జోక్యం చేసుకోవాలని బెనర్జీ ఆరోపించారు. అధికారి అన్నారు.



# బస్సు వ్యాన్ ఢీ...

**ఆరుగురు మహిళలు మృతి, 8 మందికి గాయాలు**



**సబర్‌కాంత:** గుజరాత్‌లోని సబర్‌కాంత జిల్లాలో బుధవారం ఒక జాతీయ రహదారిపై ప్రైవేట్ బస్సు వ్యాన్‌ను ఢీకొనడంతో ఆరుగురు మహిళలు మృతి చెందగా, మరో ఎనిమిది మంది గాయపడ్డారు. పోలీస్‌ల వివరాల ప్రకారం...ఆరావళి జిల్లాలోని మోడసా నుండి మహిళలను తీసుకువెళ్తున్న వ్యాన్‌ను, జిల్లాలోని షామ్లా జీ నుండి హిమ్మత్‌నగర్‌ను కలిపే జాతీయ రహదారి 48పై వేగంగా వస్తున్న బస్సు వెనుక నుండి ఢీకొట్టింది. ఆ మహిళలు సామాజిక కార్యక్రమాల కోసం పనిచేసే ఒక క్యాటరింగ్ బృందంలో భాగం. వారు పొరుగున ఉన్న ఆరావళి జిల్లాలోని మోడసా నుండి హిమ్మత్‌నగర్‌లోని హుంజ్ గ్రామంలో ఒక కార్యక్రమానికి హాజరయ్యేందుకు ప్రయాణిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. వ్యాన్‌లో ప్రయాణిస్తున్న ఆరుగురు మహిళలు మృతి చెందారు. మరో ఏడుగురు మహిళలు,వ్యాన్ డ్రైవర్ గాయపడ్డారు. గాయపడిన వారిని హిమ్మత్‌నగర్ సివిల్ ఆసుపత్రికి తరలించారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని ఆసుపత్రి వైద్య అధికారి డాక్టర్ ధ్రుపద్ చౌహాన్ తెలిపారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి పంపారు.

## శ్రీలంక విడుదల చేసిన మత్స్యకారులు చెన్నైకి చేరిక



**చెన్నై :** శ్రీలంక నిర్బంధం నుంచి విడుదలైన తమిళనాడుకు చెందిన పదిహేను మంది మత్స్యకారులు బుధవారం ఉదయం చెన్నైకి చేరుకున్నారు. లోతైన సముద్రంలో చేపలు పడుతూ తమ ప్రాదేశిక సరిహద్దులు దాటారనే ఆరోపణలపై రామేశ్వరానికి చెందిన ఈ మత్స్యకారులను ఈ ఏడాది ప్రారంభంలో శ్రీలంక నౌకాదళం అరెస్టు చేసింది. ఇటీవల కొలంబోలో ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఆ ద్వీప దేశ మంత్రులతో జరిపిన చర్చల అనంతరం ఈ మత్స్యకారుల స్వదేశానికి రప్పించడం ఖరారైంది. మత్స్యకారులు తమ స్వస్థలాలకు చేరుకోవడానికి తమిళనాడు మత్స్యశాఖ రవాణా సౌకర్యం కల్పించింది. రాధాకృష్ణన్ రెండు రోజుల అధికారిక పర్యటన, శ్రీలంకలో ఒక భారత ఉపరాష్ట్రపతి జరిపిన మొట్టమొదటి ద్వైపాక్షిక పర్యటనగా నిలిచింది.

## హెచ్–1 బి విదేశీ ఉద్యోగుల వేతనాల పెంపుదలకు ఉన్నతాధికారి మద్దతు

**వాషింగ్టన్:** వివిధ వీసాలపై అమెరికా వచ్చి ఉద్యోగాలు చేసే విదేశీ ఉద్యోగులకు కనీస వేతనాలు పెంచాలనే ఫెడరల్ ప్రతిపాదనకు ఉత్తర కరోలినాలోని ఉన్నతస్థాయి కార్మికశాఖాధికారి లూక్ ఫార్లే తన పూర్తి మద్దతు తెలియజేశారు. హెచ్–1బి, హెచ్–1బి1, ఇ–3 వీసాలకింద వచ్చే విదేశీ ఉద్యోగులకు ఈ ఉన్నతాధికారి మద్దతు లభించింది. విదేశీ ఉద్యోగుల వేతనాలు తగ్గించాలని, వారి బంధువులను అమెరికాకు రాకుండా అడ్డుకోవాలని, వారి వీసాలను పరిమితం చేయాలని చట్టసభ సభ్యుల నుండి అనేక డిమాండ్లు వస్తున్న తరుణంలో ఈ పరిణామం సంభవించింది. అనర్హులను కూడా అమెరికాకు రప్పించి తక్కువ వేతనాలతో ఉద్యోగాలు చేయించుకుంటున్నారని,దీనివల్ల అమెరికన్లకు ఉద్యోగావకాశాలు లేకుండా పోయాయని ట్రంప్ పాలనా కాలంలో తీవ్ర వ్యతిరేకత, విదేశీ ఉద్యోగులపై ఆగ్రహం పెరుగుతోంది. ''హెచ్–1 బి వీసాలవల్ల అమెరికన్లు, ఉత్తర కరోలినాలో కార్మికులకు ఉద్యోగాలు దొరకడంలేదు, హెచ్–1 బి వీసాలపై వచ్చిన ఉద్యోగుల వేతనాల్లో కోత విధించకూడదని ట్రంప్ యంత్రాంగం కొత్త నిబంధన ప్రతిపాదన చేసింది, దీనికి మద్దతు ఇస్తూ అధికారికంగా నా వ్యాఖ్యలను, వివరణలను తెలియజేశాను'' అని ఫార్లే ఒక ప్రకటనలో చెప్పారు. అమెరికా ప్రభుత్వ కార్మికశాఖాధిపతి బ్రియాన్ పాస్టెర్నక్‌కు ఒక లేఖ రాస్తూ, ప్రస్తుత వ్యవస్థలో దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని, వీటిల్లో కొన్ని లోటుపాట్లు ఉన్నాయని,మార్కెట్ రేటు కంటే తక్కువ వేతనాలకు యాజమానాలు విదేశీ ఉద్యోగులను నియమించుకుంటున్నారని వీటిని సరిదిద్దాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దీనివల్ల అమెరికన్ కార్మికులపై ఒత్తిడి తగ్గుతుందని ఆ లేఖలో రాశారు. మార్చి 26న అమెరికా కార్మికశాఖ విదేశీ కార్మికులకు వేతనాల పెంపుదలకు సంబంధించి కొత్త ప్రతిపాదన చేసింది. దీనిపై మే 25వ తేదీ లోపు ప్రజలు తమ తమ వ్యాఖ్యానాలను తెలియజేయాలని కోరింది.

# అసోంలో బిజెపి, బెంగాల్‌లో తృణమూల్ ఆధిక్యత

**తమిళనాడు డిఎంకె కేరళంలో యుడిఎఫ్**

**ఎగ్జిట్ పోల్స్ అంచనా**

**న్యూఢిల్లీ:** అసోంలో బిజెపి ఘన విజయం సాధిస్తుందని, పశ్చిమ బెంగాల్‌లో కూడా తృణమూల్ కాంగ్రెస్‌పై ఆపార్టీ స్వల్ప ఆధిక్యంలో ఉండగా, తమిళనాడులో డిఎంకెపార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని, కేరళంలో యుడిఎఫ్ విజయం సాధిస్తుందని పలు ఎగ్జిట్ పోల్స్ అంచనావేశాయి. అదేవిధంగా పుదుచ్చేరీలో ఎఐఎన్‌ఆర్‌సి నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం తిరిగి అధికార పగ్గాలు చేపడుతుందని కూడా అంచనావేశాయి. అసెంబ్లీ ఎన్నికల తుది విడత పోలింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత బుధవారం సాయంత్రం ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు బహిర్గతమయ్యాయి. అసోంలో బిజెపి ఘన విజయం సాధిస్తుందని, పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్‌పార్టీపై ఈసారి బిజెపి చాలా స్పష్టమైన ఆధిక్యత సంపాదిస్తుందని ఎగ్జిట్ పోల్స్ నిర్వహించిన పలు సంస్థలు అంచనావేశాయి. అసోంలో బిజెపి క్లీన్ స్వీప్ చేస్తుందని యాక్సిస్ మై ఇండియా అంచనా వేసింది. బిజెపి దాని మిత్రపార్టీలకు 88 నుండి 100 వరకూ సీట్లు వస్తాయని జోస్యం చెప్పింది. కాంగ్రెస్ దాని మిత్రక్షాలకు 24 నుండి 36 స్థానాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలియజేసింది. ఐతే అసోంలో ఎన్‌డిఎకు 68 నుండి 72 స్థానాలు, కాంగ్రెస్ కూటమికి 22 నుండి 26 స్థానాలు వస్తాయని పీపుల్స్ పల్స్ సంస్థ చెప్పగా, మాట్రిజ్ సంస్థ మాత్రం ఎన్‌డిఎకు 85 నుండి 95 స్థానాలు, కాంగ్రెస్ మిత్రలుకు 25 నుండి 32 స్థానాలు వస్తాయని అంచనావేసింది. కాగా అసోం అసెంబ్లీలో మొత్త 126 స్థానాలు ఉండగా, అధికారం చేపట్టాలంటే ఏ పార్టీ, కూటమి అయినా 64 స్థానాలు దక్కించుకోవాలి. ఇక కేరళం రాష్ట్రంలో కాంగ్రెస్ సారథ్యంలోని యు.డి.ఎఫ్ కూటమి 78 నుండి 90 స్థానాలు సంపాదించుకుంటుందని, అధికార వామపక్ష ప్రజాస్వామ్య సంఘటన 49 నుండి 62 స్థానాలు పొందితే, ఎన్ఎకు 0–3 స్థానాలు వస్తాయని యాక్సిస్ మై ఇండియా స్పష్టం చేసింది. పీపుల్స్ పల్స్ మాత్రం యుడిఎఫ్‌కు 75 నుండి 85 స్థానాలు, ఎల్‌డిఎఫ్‌కు 55 నుండి 65 స్థానాలు, ఎన్‌డిఎకు 0–3 స్థానాలు లభిస్తాయని చెప్పగా, అధికార ఎల్‌డిఎఫ్‌కు 60 నుండి 65స్థానాలు, యుడిఎఫ్‌కు 70నుండి 75 స్థానాలు, ఎన్‌డిఎకు 3–5 స్థానాలు వస్తాయని మాట్రిజ్ సంస్థ వెల్లడించింది. కేరళ అసెంబ్లీలో మొత్తం140 స్థానాలు ఉండగా, అధికారం పొందాలంటే ఏ కూటమి అయినా 71 స్థానాలు సంపాదించుకోవాలి. ఇక ఉత్కంఠతో అందరూ ఎదురుచూస్తున్న పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్‌కు 177 నుండి 187 స్థానాలు వస్తాయని, బిజెపికి 95 నుండి 110 స్థానాలు, వామపక్ష సంఘటనకు 0–1 స్థానం, కాంగ్రెస్‌కు 1–3 స్థానాలు వస్తాయని పీపుల్స్ పల్స్ అంచనావేయగా, బెంగాల్‌లో బిజెపికి 146 నుండి 161 స్థానాలు వస్తాయని, తృణమూల్‌పార్టీకి 125 నుండ 140 స్థానాలు వస్తాయని మాట్రిజ్ అంచనావేయగా, పి–మార్క్ సంస్థ బిజెపికి 150నుండి 175 స్థానాలు, టిఎంసికి 118 నుండి 138 స్థానాలు వస్తాయని అంచనావేసింది. కాగా పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో మొత్తం 294 స్థానాలు ఉండగా, ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే ఏ పార్టీ అయినాగానీ 148 స్థానాలు గెలుచుకోవాల్సి ఉంటుంది.తమిళనాడు రాష్ట్రంలో డిఎంకె కూటమి 125 నుండి 145 స్థానాలు గెలుచుకుంటుందని, బిజెపి–ఎఐఎడిఎంకె కూటమి 65 నుండి 80 స్థానాలు గెలుచుకుంటుందని, టివికెపార్టీ 18 నుండి 24 స్థానాలు పొందుతుందని పీపుల్స్ పల్స్ వెల్లడించింది. ఇక మాట్రిజ్ మాత్రం డిఎంకె–కాంగ్రెస్‌కు 122 నుండి 132 స్థానాలు, ఎఐఎడిఎంకె, బిజెపి కూటమికి 87 నుండి 100 స్థానాలు, టివికె పార్టీకి 10 నుండ 12 సానాలు వస్తాయని అంచనావేసింది. తమిళనాడు అసెంబ్లీలో మొత్తం 234 స్థానాలు ఉండగా అధికారం సంపాదించాలంటే ఏ పార్టీ అయినా 118 స్థానాలు గెలుచుకోవాలి. ఇక పుదుచ్చేరీలో యాక్సిస్ మై ఇండియా అంచనా ప్రకారం ఎన్‌డిఎకు 16 నుండి 20 స్థానాలు, డిఎంకె–కాంగ్రెస్‌కు 6 నుండి 8 స్థానాలు లభిస్తాయి. టివికెకు 2 నుండి 4 స్థానాలు వస్తాయి. పుదుచ్చేరి అసెంబ్లీలో మొత్తం 30 స్థానాలు ఉన్నాయి. కాగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ మే నాలుగో తేదీన జరుగుతుంది.

# దేశంలో తగ్గిన ఆసుపత్రి ఖర్చులు!

**గ్రామీణ, పట్టణ ప్రజలకు అందుబాటులో ఆరోగ్యం**

**ఎన్ఎస్ఒ నివేదికపై కేంద్రం ప్రకటన**



**న్యూఢిల్లీ:** దేశంలో ఆరోగ్య సంరక్షణ గణనీయంగా అందుబాటులోకి వచ్చిందని జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్.ఎస్.ఓ) నివేదిక వెల్లడించింది. ఈ నివేదిక ప్రకారం దేశంలో ఆసుపత్రి ఖర్చులు తగ్గాయని, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ప్రజలకు ప్రభుత్వ ఆరోగ్య సంరక్షణ అందుబాటులోకి వచ్చిందని, ప్రభుత్వ కృషి వల్ల రీ ఇంబర్స్‌మెంట్ లేని కుటుంబాలకు వైద్యఖర్చులు మితిమీరిపోకుండా తగ్గాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో దేశవ్యాప్తంగా 1,39,732 నివాసాలలో ఎన్ఎస్ఓ సర్వే నిర్వహించింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న 76,296 ఇళ్ళల్లో, పట్టణప్రాంతాలలో ఉన్న 63,436 నివాసాలలో ఈ సర్వే నిర్వహించారు. ఎన్ఎస్ఓ చేపట్టిన 80వ విడత ఇంటింటా ఆరోగ్య సర్వే కార్యక్రమంలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. ప్రభుత్వం నిశితంగా దృష్టికేంద్రీకరించి ప్రజారోగ్య సేవలను విస్తరించడంవల్ల, లక్ష్య నిర్దేశంతో ప్రభుత్వాల జోక్యం వల్ల ప్రజలకు గ్రామీణ,పట్టణ ప్రాంతాలలో గతంకంటే ఆరోగ్య సంరక్షణ సేవలు అందుబాటులోకి వచ్చాయని ఎన్ఎస్ఓ నివేదిక పేర్కొంది. ఆరోగ్య సంరక్షణ రంగంలో కొద్ది సంవత్సరాలుగా చాలా స్థిరంగా ప్రభుత్వ పెట్టుబడుల పెరుగుదల వల్ల ఈ మేరకు ఫలితాలు లభించాయని మంత్రిత్వశాఖ తెలియజేసింది. కొన్ని కేసులకు మాత్రమే స్పెషలైజ్డ్ చికిత్స అవసరం అవుతుందని, వీటికి కూడా ఖర్చు పెద్దగా లేదని పేర్కొంది. బడ్జెట్ కేటాయింపులను ప్రభుత్వం గణనీయంగా పెంచిందని, దీనివల్ల ఆరోగ్య సంరక్షణరంగంలో మౌలిక వసతులు, సదుపాయాలు విస్తరించాయని,ప్రాథమిక,ద్వితీయశ్రేణి ఆరోగ్య సేవల విభాగాలు పటిష్టం కావడంవల్ల మానవ వనరులు కూడా దేశ గ్రామీణ,పట్టణ ప్రాంతాలలో బలపడ్డాయని నివేదిక పేర్కొంది. దేశంలో ప్రజలు ఆసుపత్రులకు చేసే ఖర్చులు గణనీయంగా తగ్గాయని నివేదిక తెలిపింది. గత ఏడాదిలో ఆసుపత్రిపాలైన వారు చేసిన ఖర్చు సగటున రూ.11,285లుగా తేలిందని, దీన్నిబట్టి దేశంలో ఆసుపత్రి ఖర్చులు సగానికి సగం తగ్గాయని, ఖర్చు తగ్గిందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ ప్రకటించింది.

## శబరిమల కేసు...నాస్తికుల ప్రవేశ హక్కుపై సుప్రీంకోర్టు ప్రశ్నలు

**న్యూఢిల్లీ:** కేరళ శబరిమల ఆలయంలోకి ప్రవేశ హక్కుపై విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు కీలక ప్రశ్నలు లేవనెత్తింది. ఆలయంలోకి ప్రవేశం కోరే వ్యక్తి భక్తుడా కాదా అన్నది ముందుగా నిర్ణయించాల్సిన అవసరం ఉందని కోర్టు స్పష్టం చేసింది. మహిళలపై మత వివక్షకు సంబంధించిన పిటిషన్లపై తొమ్మిది మంది న్యాయవర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం విచారణ ప్రారంభించింది. ఉత్తర భారతదేశానికి చెందిన ఒక నాస్తికుడు శబరిమలలోకి ప్రవేశించగలడా అన్న అంశాన్ని కూడా కోర్టు పరిశీలిస్తోంది. ఆలయ ప్రవేశం కేవలం హక్కు మాత్రమేనా లేక భక్తితో సంబంధం ఉందా అన్న దానిపై స్పష్టతకు రావాలని ధర్మాసనం అభిప్రాయ పడింది. 'ప్రవేశ హక్కు కోరుతున్న వ్యక్తి భక్తుడా కాదా అన్నది ముందుగా నిర్ణయించాలి' అని ధర్మాసనం పేర్కొంది. ఈ కేసులో ప్రధానంగా 10 నుంచి 50 సంవత్సరాల మధ్య వయసు గల మహిళల ప్రవేశంపై ఉన్న పరిమితులు చర్చకు వస్తున్నాయి. గతంలో ఈ నిషేధం శతాబ్దాలుగా కొనసాగిందని, అయితే అది రాజ్యాంగ విరుద్ధమని కోర్టు పేర్కొంది. 2018లో సుప్రీంకోర్టు ఐదుగురు న్యాయవర్తుల ధర్మాసనం 4:1 మెజారిటీతో తీర్పు ఇచ్చి, మహిళల ప్రవేశంపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేసింది. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది ఇందిరా జైసింగ్ కీలక వాదనలు వినిపించారు. ''మహిళలను వారి జీవితంలో ముఖ్యమైన కాలంలో ఆలయంలోకి అనుమతించకపోవడం అన్యాయం'' అని వాదించారు. ''దేవాలయంలోకి ప్రవేశించడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 (1) కింద ప్రాథమిక హక్కు'' అని పేర్కొన్నారు. ఆర్టికల్ 17 ప్రకారం అంటరానితనాన్ని రద్దు చేసినప్పటికీ, మహిళలపై వయస్సు ఆధారంగా నిషేధం కొనసాగుతోందని ఆమె వాదించారు. ఇక న్యాయవర్తి జస్టిస్ బీవీ నాగరత్న వైవిధ్యాన్ని గౌరవించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. ''మత వైవిధ్యం దేశ బలం. దాన్ని రక్షించడం ద్వారా ఐక్యత సాధ్యమవుతుంది'' అని ఆమె అభిప్రాయపడ్డారు. 2018 తీర్పు తర్వాత కొందరు మహిళలు మాత్రమే ఆలయంలోకి ప్రవేశించగలిగారని, వారికి సరైన రక్షణ లభించలేదని పిటిషనర్లు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. మత ఆచారాలు, రాజ్యాంగ హక్కులు ...ఈ రెండింటి మధ్య సంతులనం ఎలా ఉండాలన్న అంశంపై సుప్రీంకోర్టు లోతుగా పరిశీలిస్తోంది. విచారణ ఇంకా కొనసాగుతోంది.

## పెట్రోల్‌లో 85% ఇథనాల్

# ఇంధన పరివర్తన దిశగా కేంద్రం అడుగులు

**న్యూఢిల్లీ:** ఇరాన్ యుద్ధం హార్మోజ్ జలసంధి సంక్షోభం దేశంలో ఇంధన రంగాన్ని అతలాకుతలం చేసింది. దేశంలో గ్యాస్, పెట్రోల్ డీజిల్‌పై భయానక పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో పెట్రోల్‌లో అధిక మొత్తంలో ఇథనాల్‌ను కలపడానికి సంబంధించిన నిబంధనల్ని ప్రతిపాదిస్తూ కేంద్రం ముసాయిదా నోటిఫికేషన్ జారీ చేసింది. ఇది అమలయితే భవిష్యత్తులో ఇ85 పెట్రోల్‌తో వాహనాలు నడిచే అవకాశం ఉంది. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ఒక కొత్త ముసాయిదా నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఈ ముసాయిదా నిబంధనల్లో పెట్రోల్‌లో 85 శాతం ఇథనాల్ కలిపే ఇ85 ఇంధనం చేర్చారు. ఇ100 కూడా ప్రతిపాదించారు. అంటే భవిష్యత్తులో పూర్తిగా ఇథనాల్‌తో వాహనాలను నడపొచ్చు. ఈ మార్పు దేశంలో ఇందన వ్యవస్థను పూర్తిగా మార్చివేస్తుంది. ఇప్పటి వరకు మన దేశంలో పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలిపి వాడుతున్నారు. ప్రభుత్వం ఈ ముసాయిదానున ప్రజాభిప్రాయ సేకరణ కోసం విడుదల చేసింది. ప్రజలు, పరిశ్రమ వర్గాల నుంచి అభిప్రాయాలు, సూచనలు, సలహాలు తీసుకుని తుది నిర్ణయం తీసుకోనుంది. గతేడాడి ఏప్రిల్‌లో పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలిపి ఇ20 పెట్రోల్‌ను దేశవ్యాప్తంగా తీసుకువచ్చారు. ఈ నిర్ణయం ద్వారా భవిష్యత్తులో భారత్ తన ఇంధన అవసరాల కోసం పూర్తిగా ఇతర దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించుకుంటుంది.

**పాస్‌పోర్ట్ పోయినది**

నేను, వీసం నీరజ్ కుమార్, తండ్రి : వీసం వెంకటేశ్వర్లు, నివాసం: ఇం.నెం. 4-5-62/4, భవాని నగర్, జనగాం, జనగామ జిల్లా, తెలంగాణ. నా పాస్ పోర్ట్ నెం. ZA196614 పోగొట్టుకున్నాను / కనిపించడం లేదు. ఎంతో వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల దయచేసి క్రింది నెంబర్లకు సమాచారం ఇవ్వగలరని కోరుతున్నాను. సెల్: 7396906775, 8463913271.

## పదిలో 'నలందా' జయకేతనం



**ప్రజాపక్షం/వెంగళరావునగర్:** పది ఫలితాల్లో వెంగళరావునగర్‌లోని నలంద విద్యా సంస్థలు మరోసారి తమ అద్భుతమైన గుర్తింపు సాధించాయి. 202526 విద్యా సంవత్సరానికి గాను10వ తరగతి ఫలితాల్లో 100 శాతం ఫలితాలు సాధించి ఎలాంటి విఫలం లేకుండా విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.ఈ బ్యాచ్‌లో అమర్ మండల్ 581 మార్కులతో టాపర్‌గా నిలిచారు. ఈ సందర్భంగా నలంద విద్యా సంస్థల చైర్మన్ మంతెన శ్రీనివాస రాజా మాట్లాడుతూ.. ఈ విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు యాజమాన్యం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు కఠిన శ్రమతో పాటు స్మార్ట్ వర్క్ చేయడం వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని హర్షం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్ మంతెన సూర్య తదితరులు పాల్గొన్నారు.

## రెసోనెన్స్ అద్భుత ప్రతిభ




**ప్రజాపక్షం/బంజారాహిల్స్:** ఎస్ఎస్‌సి 2026 ఫలితాలలో రెసోనెన్స్ స్కూల్స్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ప్రతి నలుగురిలో ముగ్గురు 500 పైగా మార్కులు సాధించడం విశేషం. ఈ సందర్భంగా ఆశ్రయ కన్వెన్షన్‌లో పదో తరగతి ఫలితాల విజయోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెసోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణ చంద్రరావు నర్రా మాట్లాడుతూ, తెలంగాణ ఎస్ఎస్సీ ఫలితాల్లో మా విద్యార్థులు సాధించిన విజయంపై మాకు ఎంతో గర్వంగా ఉందన్నారు. ఇది విద్యార్థుల కృషి, అధ్యాపకుల అంకితభావానికి నిదర్శనమన్నారు. తల్లిదండ్రుల విశ్వాసం, సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ద్విచక్రవాహనాల దొంగ అరెస్ట్




**ప్రజాపక్షం/చార్మినార్:** ద్విచక్రవాహనాల దొంగను చార్మినార్ పోలీసులు అరెస్ట్ చేసి అతని నుంచి మూడు వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించి, ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న షేర్‌గల్లి ప్రాంతానికి చెందిన మొహమ్మద్ నయీమ్ ఖాన్‌ను చార్మినార్ క్రైమ్ టీమ్ సభ్యులు అరెస్ట్ చేశారు. నిందితుడు నగరంలోని వివిధ ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్నట్లు పోలీసులు నిర్ధారించారు. చార్మినార్ ఎసిపి పి.చంద్రశేఖర్ మార్గదర్శకత్వంలో చార్మినార్ సిఐ టి.రాంబాబు, డిఐ కె.నర్సింగ్ రాథోడ్, డిఎస్ఐ జి.సతీష్ రెడ్డి ఇతర క్రైం పార్టీ చాకచక్యంగా వ్యవహరించి నిందితుడిని అదుపులోకి తీసుకోవడం జరిగింది.

## చార్మినార్ జెడ్‌సి సత్యనారాయణ బాధ్యతల స్వీకరణ



**ప్రజాపక్షం/చార్మినార్:** చార్మినార్ జోన్ నూతన జోనల్ కమిషనర్‌గా కే.సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు జెడ్‌సిగా విధులు నిర్వహిస్తున్న సోలిపేట శ్రీనివాస్‌రెడ్డిని రాజేంద్రనగర్ జెడ్‌సిగా చేయగా.. అయన స్థానంలో బల్దియా ప్రధాన కార్యాలయంలో అదనపు కమిషనర్ (అడ్మిన్,లీగల్) విధులు నిర్వహిస్తున్న కే.సత్యనారాయణను జోనల్ కమిషనర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు చాంద్రాయణగుట్ట నర్కి పూల్‌బాగ్‌లోని జోనల్ కార్యాలయంలో బుధవారం సత్యనారాయణ బాధ్యతలు చెపట్టారు.

## నాణ్యతతోనే జనాదరణ



**ప్రజాపక్షం/వెంగళరావునగర్:** వ్యాపారంలో నాణ్యతా ప్రమాణాలు పాటించినప్పుడే ప్రజాదరణ లభిస్తుందని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ పేర్కొన్నారు. మధురానగర్‌లో బుధవారం నూతన ఇమిటేషన్ జ్యువెలరీ 'ఆధారం' పేరుతో ఏర్పాటు చేసిన దుకాణాన్ని ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో నిర్వాహకులు పోతుగంటి శ్రీనివాస్, పోతుగంటి సుకన్య, పోతుగంటి సాత్విక్, రామడుగు శరత్ చంద్ర, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవిరెడ్డి నాగార్జున రెడ్డి, సోమ పటేల్, చిలకల వెంకటేశ్వరరావు, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ల స్థలాల సేకరణపై దృష్టి

**ప్రజాపక్షం/సిటీబ్యూరో:** మహా నగరంలో రోజు రోజుకు పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌తో ఉన్న సబ్ స్టేషన్లు ఒవర్ లోడ్‌తో ఆందోళన కలిగిస్తున్నాయి. కొత్త సబ్ స్టేషన్లు నిర్మించేందుకు నిధులు ఉన్నప్పటికి స్థలాల సమస్య వెంటాడుతుంది. ఈ నేపథ్యంలోనే టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ విశ్వనాథ్ పాటిల్ నగరంలో మరిన్ని సబ్ స్టేషన్ల నిర్మాణ అవశ్యకతను గుర్తించారు. ఈ మేరకు స్టలాల సేకరణపై ప్రత్యేక దృష్టి సారించారు. ఒక వైపు విద్యుత్ సంస్థలో సీనియర్ ఇంజనీర్లను స్థలాల సేకరణ విషయంలో అప్రమత్తం చేస్తున్నారు. మరో వైపు రెవెన్యూ అధికారులతో సంప్రదింపులు చేస్తున్నారు. ఇందులో భాగంగా సబ్ స్టేషన్ నిర్మాణం కోసం ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో సబ్ స్టేషన్ కోసం కేటాయించిన స్థలాన్ని సిఎండి జితేష్ పాటిల్ బుధవారం పరిశీలించారు. సిఎండి వెంట మెట్రో జోన్ సిఇ బిక్షపతి, రంగారెడ్డి జోన్ సీఈ పాండ్యానాయక్ తదితరులు ఉన్నారు.

## సత్తా చాటిన సర్కార్ బడి పిల్లలు

# షరామామూలే... మళ్లీ బాలికలే

- ఫెయిల్ అయిన వారిలో మాత్రం బాలురే టాప్ • ఉత్తీర్ణతలో మొదటి అయిదు స్థానాల్లో సర్కార్ బడులు • ఆరో స్థానంలో ప్రైవేటు విద్యాసంస్థలు • మొత్తం 'పది' ఫలితాల్లో మాత్రం హైదరాబాద్ అట్టర్ ఫ్లాప్ • 89.29శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో రాజధాని లాస్ట్

**ప్రజాపక్షం / సిటీ బ్యూరో :** హైదరాబాద్ జిల్లాలో పదో తరగతి ఫలితాల్లో సర్కార్ బడి పిల్లలు సత్తా చాటారు. ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులతో పోటీ పడడం కాదు ఏకంగా వారిని కిందకు నెట్టి మొదటి అయిదు స్థానాల్లో ప్రభుత్వ బడులే నిలిచాయి. ఈ సారి కూడా షరామామూలే మళ్లీ బాలికలే టాప్‌లో నిలిచారు.బుధవారం విడుదలైన ఫలితాల్లో జిల్లా 89.23శాతం ఉత్తీర్ణత సాధించింది. అయితే రాష్ట్రంలో ఫలితాల్లో చివరి స్థానంలో నిలిచి అట్టర్ ఫ్లాప్ అన్న అపవాదును మూడగట్టుకుంది. జిల్లాలో ఈ సారి ఉత్తీర్ణతను పరిశీలిస్తే మొత్తం 74,099 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. వీరిలో బాలురు 31.524మంది విద్యార్థుల ఉత్తీర్ణులు కాగా బాలికలు 34,591 మంది పాస్ అయ్యారు. బాలురు 4730 మంది ఫెయిల్ కాగా బాలికలు 3254 మంది మాత్రమే అనుత్తీర్ణులయ్యారు. జిల్లాలో ప్రైవేటు విద్యా సంస్థల విద్యార్థులు మొత్తం 59,062 మంది ఉత్తీర్ణులు కాగా ప్రభుత్వ విద్యాసంస్థలకు చెందిన వారు 15,037 పాస్ అయ్యారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మొదటి పది ర్యాంకులు సాధించిన వారిని పరిశీలిస్తే హైదరాబాద్‌లోని జమిస్తాన్‌పురా ప్రభుత్వ పాఠశాలకు చెందిన గడ్డం దీక్షిత 600 మార్కులకు గాను 587 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారు. గన్‌ఫౌండ్రీ మహబూబియా ప్రభుత్వ బాలికల పాఠశాలకు చెందిన లావేటి దిల్లేశ్వరి 580మార్కులతో రెండవ స్థానంలో నిలిచింది. వరుసగా మూడు నుంచి తొమ్మిది ర్యాంకులు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ మైసారంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన అయేషా ఫాతిమా 575 మార్కులు,షేక్‌పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన బి.అపర్ణకు 573, షేక్‌పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన వై. అమ్ములు 571, అమీర్‌పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెంబర్ వన్‌కు చెందిన తుమ్మలకుంట ప్రజ్వల రాయల్ తేజ్ 571, సంకేశ్వర్ బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన వంకన్న సిరి 570, హైదరాబాద్‌లోని కులుష్‌పురా ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన గుమ్మడి బీరప్ప 570, నెంబర్ వన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల అమీర్‌పేటకు చెందిన నిమ్మచెట్టి భవాని 569, హైదరాబాద్‌లోని కులుష్‌పురా ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన యెమ్ముల జయరాం 569 మార్కులు సాధించి టాప్‌లో నిలిచారు. ప్రభుత్వ విద్యాసంస్థలను పరిశీలిస్తే ఎయిడెడ్ పాఠశాలలో 91.30 శాతం ఉత్తీర్ణతతో 3271 మంది ఉత్తీర్ణులయ్యారు. అలగే బిసి సంక్షేమ విద్యాసంస్థలు 95.62 ఉత్తీర్ణత శాతంతో 2010 మంది విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలల్లో 84.44శాతంతో 7758, గురుకుల పాఠశాలల్లో 91.41శాతం ఉత్తీర్ణతతో 128, మైనార్టీ గురుకుల పాఠశాలల్లో 97.30 ఉత్తీర్ణతా శాతంతో 1666, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 98.72 ఉత్తీర్ణతా శాతంతో 234 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో సాంఘిక సంక్షేమ శాఖ గురుకులాలు 98.72 శాతం ఉత్తీర్ణత సాధించి నెంబర్ వన్ స్థానంలో నిలిచాయి. రెండవ స్థానంలో 97.30శాతంతో మైనార్టీ గురుకులాలు 95.62శాతం ఉత్తీర్ణతతో బిసి సంక్షేమ గురుకులాలు మూడవ స్థానంలో నిలిచాయి. 91.41శాతం ఉత్తీర్ణతతో నాలుగవ స్థానంలో గురుకులాలు, 91.30 శాతం ఉత్తీర్ణతతో ఎయిడెడ్ పాఠశాలలు అయిదో స్థానంలో నిలువగా ప్రైవేటు విద్యాసంస్థలు 89.25శాతం ఆరో స్థానంలో ఉండడం గమనార్హం.

## యశోదా ఆసుపత్రిలో భారీ ఆర్థిక కుంభకోణం

### నకిలీ కొటేషన్‌లు, వస్తువుల కొనుగోళ్లలో ఉద్యోగుల చేతివాటం




**ప్రజాపక్షం/హైదరాబాద్:** యశోద ఆసుపత్రిలో భారీ ఆర్థిక అక్రమాలు వెలుగుచూశాయి. సంస్థలోని కొనుగోలు విభాగంలో పనిచేసిన సీనియర్ మేనేజర్ దాసరి కవిత తన కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి కోట్లాది రూపాయల మోసానికి పాల్పడినట్లు సంస్థ యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. యశోద హెల్త్‌కేర్ సర్వీసెస్ లిమిటెడ్ తరపున డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఇంటర్నల్ ఆడిట్) ముత్యాల జయరామ్ తన ఫిర్యాదులో పేర్కొన్న అంశాలు ఇలా ఉన్నాయి. 2025 మే నెలలో నిర్వహించిన అంతర్గత ఆడిట్‌లో దాసరి కవిత అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. ఆమె తన అత్త మోహిని కొల్లాటి, భర్త కొల్లాటి సాయి కుమార్, బంధువు ఎస్.రమేష్, స్నేహితుడు పద్మ రాజశేఖర్‌లతో కుమ్మక్కై మూడు సంస్థలను ఏర్పాటు చేసి, వాటి ద్వారా కొనుగోలు ప్రక్రియలో అవకతవకలు చేసినట్లు గుర్తించారు.

**నకిలీ కొటేషన్లు, అధిక ధరలు**

ఆసుపత్రికి అవసరమైన వస్తువుల కొనుగోలులో పోటీ ఉన్నట్లు చూపించేందుకు నకిలీ కోటేషన్లు సృష్టించడం, కంపారేటివ్ స్టేట్‌మెంట్లలో దాసరి కవిత ధరలను మార్చి తమ సంస్థలను తక్కువ ధరగా చూపించడం, ఆ సంస్థలకే పర్చేజ్ ఆర్డర్లు మంజూరు చేయించడం, 50 శాతం నుంచి 100 శాతం వరకు అడ్వాన్స్ చెల్లింపులు తీసుకోవడం, మార్కెట్‌లో తక్కువ ధరకు కొనుగోలు చేసి, ఆసుపత్రికి అధిక ధరలకు సరఫరా చేశారు. పేపర్ కప్పుల కొనుగోలులో ఒక్క కప్పు రూ.0.66 లకు సరఫరాదారుల నుంచి కొనుగోలు చేసి, ఆసుపత్రికి రూ.0.86గా బిల్లు వేసి ఒక్క కప్పుపై రూ.0.20 లాభం పొందినట్లు విచారణలో తేలింది. ఇతర సరఫరాల్లోనూ ఇదే విధానంగా బెడ్ షీట్లు, యూనిఫామ్‌లు, ఏప్రాన్‌లు, స్క్రబ్‌లు, బ్లాంకెట్లు, టీషర్టులు, గిఫ్ట్ ఆర్టికల్స్ వంటి వస్తువుల కొనుగోళ్లలో కూడా ఇదే విధంగా అధిక ధరలు చూపించి సంస్థకు నష్టం కలిగించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. 2023 మే నుంచి 2025 మార్చి వరకు సుమారు రూ.4.71 కోట్ల విలువైన పర్చేజ్ ఆర్డర్లు ఈ సంస్థలకు మళ్లించగా, సంస్థకు దాదాపు రూ.1.10 కోట్ల నష్టం వాటిల్లినట్లు అంచనా. ఈ మొత్తంలో కొంత భాగం ఆమె భర్త ఖాతాలకు మళ్లించి, హౌసింగ్ లోన్ ఇఎంఐలకు వినియోగించినట్లు గుర్తించారు. విచారణ నేపథ్యంలో ఈ నెల 9న దాసరి కవితను సస్పెండ్ చేశారు. అనంతరం ఫిర్యాదు ఆధారంగా సిసిఎస్ పోలీసులు కేసు నమోదు చేసి ఇన్‌స్పెక్టర్ పి.రఘువీర్ రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.

## హైదరాబాద్‌లో ఎంటిఆర్ మినిట్ ఫ్రెష్ బ్యాటర్ ఆవిష్కరణ




**ప్రజాపక్షం/హైదరాబాద్:** ప్రముఖ ఆహార సంస్థ ఎంటిఆర్ ఫుడ్స్ హైదరాబా ద్ నగరంలో మినిట్ ఫ్రెష్ బ్యాటర్ శ్రేణిని విడుదల చేసింది. దోసె పిండి, రైస్ రవ్వ ఇడ్లీ పిండి రూపంలో అందుబాటులో ఉన్న ఈ ఉత్పత్తులు, వేగవంతమైన జీవనశైలిలోనూ ప్రామాణిక రుచి, సౌకర్యాన్ని వినియోగదారులకు అందించడ మే లక్ష్యంగా రూపొందించబడ్డాయి. హైదరాబాద్ మార్కెట్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ శ్రేణి రూపొందించబడింది. క్విక్‌కామర్స్, ఈకామర్స్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా లభిస్తుంది. ఈ సందర్భంగా ఎంటిఆర్ ఫుడ్స్ సిఇఒ సునయ్ భాసిన్ మాట్లాడుతూ హైదరాబాద్‌కు అల్పాహార సంప్రదాయాలతో గాఢమైన అనుబంధం ఉంది, రుచి విషయంలో రాజీ పడకుండా ప్రామాణికతతో పాటు సౌకర్యాన్ని అందించేందుకు మినిట్ ఫ్రెష్ బ్యాటర్‌ను తీసుకొచ్చామని తెలిపారు.

## కురుమల జనాభాను తక్కువగా చూపడం అన్యాయం

### తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఆక్షేపణ




**ప్రజాపక్షం/ఖైరతాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో సుమారు 30 లక్షల జనాభాతో రెండో అతిపెద్ద కులంగా ఉన్న కురుమలను, ప్రభుత్వ గణాంకాల్లో కేవలం 7.95 లక్షలుగా చూపడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఆరోపించింది. ఈ మేరకు బుధవారం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోశిక శ్రీనివాస రావు కురుమ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన సంఘం సెక్రటరీ గౌరిగి మల్లేష్, రాష్ట్ర యువత అధ్యక్షుడు అరుణ్ కుమార్, కురుమ యువత ప్రెసిడెంట్ వెంకటేష్ తదితరులతో కలిసి మాట్లాడారు. రాష్ట్ర జనాభాలో కురుమలు 2.2 శాతమే ఉన్నట్లు చూపడం వల్ల ఆ కుల అస్తిత్వానికే ప్రమాదం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. యాదవుల జనాభాను 20.18 లక్షలుగా చూపిస్తూ, కురుమల జనాభాను వారికి ఆపాదించడం వల్ల తమ సామాజిక వర్గానికి తీవ్ర నష్టం జరుగుతోందని తెలిపారు. క్షేత్రస్థాయిలో గొల్ల కురుమలుగా ఉన్న వారిని యాదవులుగా నమోదు చేయడం వల్ల ఈ వ్యత్యాసం వచ్చిందని వారు అనుమానం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో శాస్త్రీయ పద్ధతిలో తిరిగి కుల గణన చేపట్టి, ఖచ్చితమైన జనాభా వివరాలను బహిర్గతం చేయాలని అన్నారు.జనాభా నిష్పత్తి ప్రకారం రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో కురుమలకు సముచిత వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో రాష్ట్ర యువత వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, దొడ్డి కొమురయ్య ఉత్సవ కమిటీ చైర్మన్ కమలాకర్, వైస్ చైర్మన్ ఎలేందర్, యూత్ కార్యదర్శి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## 'అటెన్షన్ డైవర్షన్' దొంగ అరెస్ట్

### ఎటిఎంలే కేంద్రాలుగా నేరాలు



**ప్రజాపక్షం/సిటీబ్యూరో:** ఎటిఎంల వద్ద 'అటెన్షన్ డైవర్షన్' పద్ధతిలో నగదు దోపిడీలు చేస్తున్న అంతర్రాష్ట్ర నేరస్తుడిని సుల్తాన్‌బజార్ పోలీసులు అరెస్ట్ చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అనేక కేసుల్లో నిందితుడిగా ఉన్న ఇంటిపల్లి రామారావు శ్రీరామ్ అలియాస్ రాము (31)ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు ఖైరతాబాద్ డిసిపి శిల్పవల్లి తెలిపిన వివరాల ప్రకారం... ఎటిఎం క్యాష్ డిపాజిట్ యంత్రాల వద్ద నగదు జమ చేసేందుకు వచ్చిన అమాయకులను లక్ష్యంగా చేసుకుని నిందితుడు మోసాలకు పాల్పడేవాడు. స్నేహపూర్వకంగా మాట్లాడి నమ్మకం కల్పించేవాడు. అనంతరం 'నేను నెఫ్ట్ ద్వారా మీ ఖాతాలో డబ్బు జమ చేస్తాను' అంటూ నకిలీ ట్రాన్‌జాక్షన్ మెసేజ్ చూపించి, బాధితుల నుంచి నగదు తీసుకుని అక్కడి నుంచి పారిపోయేవాడు.ఈ నెల 22న సికింద్రాబాద్‌కు చెందిన సునీత అనే మహిళ నుంచి ఫిర్యాదు చేయడంతో వ్యవహారం వెలుగులోకి వచ్చింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుంచి రెండు మొబైల్ ఫోన్లు, బ్యాంక్ ఖాతాలో ఉన్న రూ.2.40 లక్షలను ఫ్రీజ్ చేశారు. విచారణలో తెలంగాణ, ఎపి రాష్ట్రాల్లో పలు కేసుల్లో తన ప్రమేయాన్ని నిందితుడు అంగీకరించాడు. 2018 నుంచి 2025 వరకు 70కి పైగా ఇలాంటి మోసాలు చేసినట్లు తెలిపాడు. కేసును డీసీపీ ఖైరతాబాద్ ఆదేశాల మేరకు సుల్తాన్‌బజార్ సిఐ జి.నరేష్, డిఐ ధర్మారావు, డీఎస్ఐ వేణు, ఇతర సిబ్బంది నిందితుడిని పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించారు.

## విజిలెన్స్ పనితీరుకు డిజిటల్ బలోపేతం

### ఎటిఆర్ కోసం ఆన్‌లైన్ పోర్టల్ ప్రారంభం: డిజి శిఖా గోయల్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్ర విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం పనితీరును మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చే దిశగా కీలక అడుగు పడింది. 27 ప్రభుత్వ శాఖల నుంచి యాక్షన్ రిపోర్ట్స్ (ఎటిఆర్)ను వేగవంతంగా పొందేందుకు డైరెక్టర్ జనరల్ శిఖా గోయల్ నూతన ఆన్‌లైన్ పోర్టల్‌ను బుధవారం ప్రారంభించారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సిబ్బందిని సులభంగా గుర్తించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన జాకెట్లను కూడా ఈ సందర్భంగా పంపిణీ చేశారు.

**ఏప్రిల్ నెలలో ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు**

డైరెక్టర్ ఎ. ఆర్. శ్రీనివాస్ వెల్లడించిన వివరాల ప్రకారం ఇసుక అక్రమ రవాణాపై మంజీరా నది పరిసరాల్లో దాడులు నిర్వహించి 115 మెట్రిక్ టన్నుల ఇసుకతో పాటు 9 వాహనాలను స్వాధీనం చేసుకుని, నలుగురిని అదుపులోకి తీసుకున్నామన్నారు. రవాణా, గనులు, వాణిజ్య పన్నులు, అటవీ, పౌర సరఫరాల శాఖలతో కలిసి నిర్వహించిన సంయుక్త తనిఖీల్లో 920 వాహనాలను పరిశీలించగా, ఓవర్‌లోడింగ్, పన్ను ఎగవేతల కారణంగా 125 వాహనాలను సీజ్ చేశామన్నారు.

**ఏడు నెలల్లో భారీ అక్రమాల వెలికితీత**


అక్టోబర్ 2025 నుంచి ఏప్రిల్ 2026 వరకు మొత్తం రూ.256.77 కోట్ల అక్రమాలను గుర్తించి, రూ. 62 కోట్లు వసూలు చేశామన్నారు. ఇసుక అక్రమ తవ్వకాలపై 2,830 మెట్రిక్ టన్నుల ఇసుక, యంత్రాలు, వాహనాలు స్వాధీనం చేసుకుని 26 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామన్నారు. రేషన్ బియ్యం అక్రమాలపై 327 దాడులు నిర్వహించి రూ.150.50 కోట్ల విలువైన సొత్తును స్వాధీనం చేసుకోగా, రవాణా భద్రత ఉల్లంఘనలపై 263 వాహనాలకు రూ.47.29 లక్షల జరిమానాలు విధించామని తెలిపారు. విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ సందర్భంగా అధికారిక లోగోతో పాటు టోల్ ఫ్రీ నంబర్ 14432ను ప్రారంభించడం ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. విభాగం సాధించిన ఫలితాలకు అధికారులు కృషి, నిబద్ధత కారణమని డిజి శిఖా గోయల్ ప్రశంసించారు.

## ఒక్క రోజే 22 అక్రమ మోటార్లు స్వాధీనం



**ప్రజాపక్షం/సిటీబ్యూరో:** నల్లాలకు అక్రమంగా మోటార్లు అమర్చి నీటిని తోడుతున్న వారిపై జలమండలి ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం దాడులు చేపట్టింది. జలమండలి పైపులైనుకు నేరుగా విద్యుత్ మోటార్లు బిగించి నీటిని అక్రమంగా తోడుతున్న 22 మోటార్లు సీజ్ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... ఎవరైనా వినియోగదారులు ఇలా తమ నల్లాలకు మోటార్లు బిగించి పట్టుబడితే.. వారిపై జలమండలి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు మోటార్లు సీజ్ చేస్తామని హెచ్చరించారు. రెండోసారి మోటార్లు బిగిస్తే రూ.5 వేలు జరిమానా విధించి కేసులు నమోదు చేస్తారని.. కావున వినియోగదారులెవరూ నల్లాకు మోటార్లు బిగించవద్దని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ తక్కువ ప్రెజర్ తో నీరు సరఫరా అయినా.. లేదంటే నీటి సరఫరాలో ఏవైనా ఇతర సమస్యలు తలెత్తినా.. తమకు దగ్గర్లోని సంబంధిత మేనేజర్, డీజీఎం, జీఎం అధికారులను సంప్రదించాలని.. లేదా జలమండలి కస్టమర్ కేర్ నంబరు 155313కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని.. వాటిపై తప్పకుండా తగిన చర్యలు తీసుకుని సమస్యల్ని పరిష్కరిస్తామని అధికారులు పేర్కొన్నారు.

## ప్రముఖ కవి తెలిదేవర మృతి



**ప్రజాపక్షం/ హైదరాబాద్ :** ప్రముఖ కవి, రచయిత, సీనియర్ జర్నలిస్ట్ తెలిదేవర భానుమూర్తి కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ బుధవారం తెల్లవారు జామున తుదిశ్వాస విడిచారని కుటుంబసభ్యులు తెలిపారు. భానుమూర్తి 1953 జనవరి 16న భువనగిరిలో తెలిదేవర వెంకట్రావు, సీతమ్మ దంపతులకు జన్మించారు. యాదగిరిగుట్ట, ఆర్మూర్, భువనగిరిలో డిగ్రీదాకా చదువుకున్న తెలిదేవర.. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పిజి పట్టా అందుకున్నారు. 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో తెలిదేవర చురుగ్గా పాల్గొన్నారు. ఆ సమయంలో జైలు జీవితం కూడా అనుభవించారు. అప్పటి నుంచే తెలంగాణ బాసలో కవితలు రాయడం మొదలుపెట్టారు. ఆ కవితలు 'ఊరోళ్లు' పేరుతో అరసం ప్రచురించింది. ఉదయం, వార్త, హెచ్ఎంటివి వంటి మీడియా సంస్థల్లో పనిచేశారు. ఉదయం దినపత్రికలో తెలంగాణ యాసలో రాజకీయ వ్యంగ్య రచనలకు శ్రీకారం చుట్టాడు. ఎన్టీఆర్ ప్రభుత్వంపై, చంద్రబాబు ప్రభుత్వంపై వ్యంగ్యభాణాలు సంధించారు. ఆ రచనలు పలుకుబడి పేరుతో పుస్తక రూపంలో వెలువడ్డాయి. ఉదయం వారపత్రికలో 'చల్నేదో బాల్ కిషన్' శీర్షికన రాసిన వ్యంగ్య, హాస్య రచనలు ఆదే పేరుతో విశాలాంధ్ర ప్రచురణాలయం పుస్తకంగా వెలువరించింది. ఆంధ్రప్రదేశ్ మాస పత్రికలో ఆయన రాసిన హాస్య రచనలు 'గిల్లిదండ' అనే పేరుతో పుస్తకంగా వచ్చింది. ఆక్సిజన్ బార్, నెమీక, గులేర్ అనే కథా సంపుటాలు ఇతని కలం నుంచి వెలువడ్డాయి. తెలంగాణ యాసలో రాసిన తొలి కవితా సంపుటి తొలిదేవర రచించిన 'ఊరోళ్లు' కావడం గమనార్హం.

# సాయినగర్ గుడిసెవాసులకు పట్టాలివ్వాలి

## సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి.నరసింహ డిమాండ్






ప్రజాపక్షం/హైదరాబాద్ :రంగారెడ్డి జిల్లా సాయినగర్ గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వడంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి.నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ సాయి నగర్ ఏరియా కార్యకర్తల విస్తతస్థాయి సమావేశం కాంపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నాగోల్ బండ్లగూడలోని నవచేతన విజ్ఞాన సమితి కార్యాలయంలో జరిగింది. సమావేశంలో నరసింహ మాట్లాడుతూ గ్రామాలలో ఉపాధి అవకాశాలు లేకపోవటంతో బతుకు తెరువు కోసం గ్రామాల నుంచి నగరానికి వలస వచ్చిన నిరుపేదలు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో నాగోల్ డివిజన్ సాయి నగర్‌లోని ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని నివసిస్తున్నరన్నారు. గుడిసెవాసులకు పట్టాలు ఇవ్వడంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని అనేక దఫాలుగా పోరాటాలు నిర్వహించగా గత ప్రభుత్వం ఉద్యమాన్ని అణిచివేసి నాయకులపై అక్రమ కేసులు నమోదు చేసి జైలుకు సైతం పంపిందని, అయినా వెనక్కి తగ్గకుండా కమ్యూనిస్టు పార్టీ సమరశీల పోరాటాలు చేసి అనేక మందికి పట్టాలు ఇప్పించిందన్నారు. అయితే ఇందులో కొంతమందికి నేటికి పట్టాలు రాకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, శ్రమను నమ్ముకుని జీవిస్తున్న ప్రజలకు కనీసం నివాస స్థలంపై చట్టబద్ధమైన హక్కులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. వేలాది మంది నివసిస్తున్న ఈ ప్రాంతంలో డ్రైనేజీ, రోడ్లు, లైట్లను ఏర్పాటు చేయడంతో పాటు పరిశుభ్రమైన వాతావరణంలో ప్రజలు నివసించేలా పాలకులు నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో పట్టాలు ఇచ్చి చట్టబద్ధమైన హక్కులు భూమిపై కల్పించిన చరిత్ర ఉందని, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సాయినగర్ ప్రజలకు తక్షణమే పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్, సహాయ కార్యదర్శి కమతం యాదగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు నేర్లకంటి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## 'పది' ఫలితాల్లో టాపర్‌గా వర్షిత

### ద్వితీయ స్థానంలో ఆదర్శ పాఠశాల టాపర్‌గా గౌతమి

### మండల విద్య అధికారి లక్ష్మణ్ నాయక్




ప్రజాపక్షం/షాబాద్ : పదవ తరగతి ఫలితాల్లో మండల టాపర్‌గా సర్దార్ నగర్ పాఠశాలకు చెందిన వర్షితకు 563, ద్వితీయా స్థానంలో షాబాద్ మండల ఆదర్శ పాఠశాల టాపర్‌గా కడమంచి గౌతమి 551, మూడవ స్థానంలో కస్తూర్బా పాఠశాలకు చెందిన శ్రీవర్ష 532 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్య అధికారి లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ.. షాబాద్ మండలంలో మొత్తం 15 పాఠశాలలకు గాను ప్రభుత్వ పాఠశాలలో మొత్తం విద్యార్థులు 582 గాను 546 మంది పాస్ అయ్యారు. ప్రైవేటు పాఠశాలలో మొత్తం 165 గాను 162 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కవిత మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థి కడమంచి గౌతమి మండల ద్వితీయ స్థానంలో మార్కులు సాధించడం అభినందనీయమని. మొత్తం 93 మందికి గాను 90 మంది విద్యార్థులు మంచి మార్కులు సాధించారు.

## 95శాతం ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ విద్యార్థులు : ఎంఇఒ

ప్రజాపక్షం/కేశంపేట: పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 95శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపి ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులకు ప్రత్యేకంగా అభినంధించారు. ఈ సందర్భంగా ఎంఇఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలుగు మీడియంలో 119మంది విద్యార్థులకు 110మంది విద్యార్థులు ఉత్తీర్ణతసాధించినట్లు తెలిపారు. కొండారెడ్డిపల్లికి చెందిన వి.స్పందన 495మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిందని, కొత్తపేటకు చెందిన ఎండి సానియా 469మార్కులతో మంచి ప్రతిభ కనబరిచిందని వివరించారు. ఇంగ్లీష్ మీడియంలో 269మంది విద్యార్థులకు గాను 251మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. జిల్లా పరిషత్ కేశంపేటకు చెందిన ఎండి అమీనాభేగం 581మార్కులతో మొదటి స్థానం సాధించగా కొత్తపేట జడ్పిహెచ్ఎస్‌కు చెందిన కె.అర్చన 549మార్కులతో ద్వితీయ స్థానం సాధించినట్లు వివరించారు. ప్రైవేట్ పాఠశాలల్లో గ్లోబల్ స్కూల్‌కు చెందిన దుర్గాపురం ప్రీతి 571మార్కులతో ప్రథమస్థానం సాధించగా బాలాజీ స్కూల్‌కు చెందిన తేజశ్రీ 562మార్కులతో ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు.

## మాంటిసోరి విద్యార్థుల ప్రతిభ

ప్రజాపక్షం/కొత్తూరు: పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మాంటిసోరి పాఠశాల కరస్పాండెంట్ జాండగూడెం సుదర్శన్ గౌడ్ తెలిపారు. బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపి ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులకు ప్రత్యేకంగా అభినంధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జాండగూడెం సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ కొత్తూరు మున్సిపాలిటిలో ఉన్న మాంటిసోరి ఉన్నత పాఠశాలలో మొత్తం 60మంది విద్యార్థులు ఉన్నారని, అందులో పూర్తి స్థాయి విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు. 550మార్కులు ఐదు మంది విద్యార్థులు సాధించగా 525మార్కులు 16మంది విద్యార్థులు, 500మార్కులు 26మంది సాధించినట్లు వివరించారు. ఆయూష్ 567, అంజలి 566, సహారా 563, అచ్చుత్య 555, శ్రీపూరివి 551మార్కులు సాధించినట్లు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఉత్తీర్ణత ప్రభంజనం





ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసి పదవ తరగతి వార్షిక పరీక్ష ఫలితాలల్లో మండలంలో ని ప్రభుత్వ, జడ్పిహెచ్ఎస్, ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థులు 92శాతం ఉత్తీర్ణత సాధించి విశేష విజయం కనబరిచారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలో టిజిఎస్‌డబ్ల్యుఆర్ఎస్ బాలికల పాఠశాల నల్లకంచెకు చెందిన కె.మేఘన586, జడ్పిఎచ్ఎస్ బాలికల పాఠశాల ఇబ్రహీంపట్నంకు చెందిన టి.వైష్ణవి 575తో పాటు ప్రభుత్వ బాలుర పాఠశాలకు చెందిన విద్యార్థి శ్రీకర్ 573 అత్యధిక మార్కులు సాధించి తమ సత్తాను చాటారు. మండలంలో ప్రభుత్వ బాలుర పాఠశాల1,13జడ్పిచ్ఎస్ బాల బాలికలు,5గురకుల ఆశ్రమ పాఠశాల కు చెందిన 921మంది విద్యార్థీని, విద్యార్థులు గత మార్చి నెలలో పదవ తరగతి వార్షిక పరీక్షలు రాయగా అందులో 844మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలో ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైె విద్యను అందించి ఉత్తమ ఫలితాలకు కృషి చేసిన ఉపాధ్యాయులను మండల విద్యాధికారి, తల్లిదండ్రులు అభినందించారు

## మేడే పోస్టర్ ఆవిష్కరణ



ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా సిపిఐ, ఎఐటియుసి, ఆర్‌టిసి కార్మికుల సమక్షంలో బుధవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఆర్‌టిసి డిపో సమీపంలో మేడే పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కావలి సురేష్, బండి నర్సిహ్మా, జలందర్, పరమేష్, వెంకటేష్, సత్తయ్య, రాజ్‌కుమార్, కిషన్, నరేందర్, బాలరాజు, గులాబ్ సింగ్ కార్మికులు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ నిల్వలున్నాయి



ప్రజాపక్షం/కొత్తూరు: పెట్రోల్, డీజిల్ నిల్వలు అందుబాటులోనే ఉన్నాయని కొత్తూరు తహసీల్దార్ ముంతాజ్ భేగం తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఉన్న ఐఓసి పెట్రోల్ బంక్‌ను సిఐ నర్సయ్యతో కలిసి తహసీల్దార్ ముంతాజ్ భేగం పరిశీలించి వాహనదారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని వాహనదారులు పెట్రోల్, డీజిల్ ను ఇళ్ళల్లో నిల్వ పెట్టుకోరాదని, అవసరం ఉన్న మేరకు మాత్రకు తీసుకోవాలని సూచించారు.

## ఎస్‌ఎస్‌సి పరీక్షల్లో శ్రీచైతన్య రికార్డుస్థాయి ఫలితాలు

ప్రజాపక్షం/హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 2025 26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో శ్రీ చైతన్య స్కూల్ అద్భుతమైన 597 మార్కులతో అగ్రస్థానంలో నిలిచిందని శ్రీ చైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ తెలిపారు. అలాగే క్రింది విభాగాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన శ్రీ చైతన్య విద్యార్థుల సంఖ్యను కూడా ఆమె ప్రకటించారు. 580 మార్కులకి పైగా సాధించిన వారు 829 మంది, 570 మార్కులకి పైగా సాధించిన వారు 2,303 మంది, 560 మార్కులకి పైగా సాధించిన వారు 3,954 మంది, 550 మార్కులకి పైగా సాధించిన వారు 5,521 మంది ఉన్నారని తెలిపారు. గరిష్టంగా 600 మార్కుల్లో శ్రీ చైతన్య స్కూల్ సుమారు సగటు మార్కులు 532 సాధించిందని, మొత్తం ఉత్తీర్ణత శాతం 99.7 శాతంగా నమోదైందని ఆమె తెలిపారు. శ్రీ చైతన్య స్కూల్స్‌కు చెందిన 132 బ్రాంచ్‌లు 100 శాతం ఉత్తీర్ణతను సాధించాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీమ మాట్లాడుతూ శ్రీ చైతన్య స్కూల్ బ్రాంచ్‌లు ఉన్న మెజారిటీ జిల్లాల్లో, మండలాల్లో, పట్టణాలు, నగరాల్లో టాప్ మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచిందన్నారు.

## సిబ్బంది శ్రమ ఫలితంగానే నంబర్‌వన్ స్థానం

### అడిషనల్ డిజి, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ జి.సుధీర్ బాబు




ప్రజాపక్షం/రంగారెడ్డి: క్షేత్రస్థాయిలో పనిచేసే పోలీస్ సిబ్బంది శ్రమ ఫలితంగానే ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ నంబర్ వన్ స్థానంలో నిలిచిందని అడిషనల్ డిజి, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ జి సుధీర్‌బాబు అన్నారు. బుధవారం పదవీ విరమణ పొందుతున్న సుధీర్ బాబు కి ఇబ్రహీంపట్నం 3వ బెటాలియన్‌లో ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పోలీసు అధికారులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమని, అయితే తమ సేవల ద్వారా ప్రజలకు ఎంత మేలు చేశామన్నదే ముఖ్యమన్నారు. సేవల ఫలితాలు చిరస్థాయిగా నిలుస్తాయన్నారు. సుమారు 31 సంవత్సరాల సేవా కాలంలో వివిధ హోదాల్లో పనిచేశాన న్నారు. పోలీసు శాఖలో పనిచేయడం సాహసోపేతమన్నారు. బాధ్యతతో పనిచేస్తేనే ఫలితం వస్తుందని, ప్రతిస్థాయిలో ఎదురయ్యే ఎత్తుపల్లాలను అధిగమిస్తూ ముందుకు సాగాలన్నారు. పోలీసు శాఖలో అరుదైన అవకాశాలు తనకు దక్కాయని, నాలుగు కమిషనరేట్లలో కమిషనర్‌గా పనిచేసే అవకాశం లభించిందని తెలిపారు. క్రైమ్, సైబర్ నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, మహిళల భద్రత వంటి అంశాల్లో కమిషనరేట్ అగ్రగామిగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో ఫ్యూచర్ సిటీ జాయింట్ సిపి చందనా దీప్తి, ఇబ్రహీంపట్నం 3వ బెటాలియన్ కమాండెంట్ జమీల్ భాషా, మహేశ్వరం డిసిపి కె.నారాయణరెడ్డి, చేవెళ్ల డిసిపి యోగేష్ గౌతమ్, షాద్‌నగర్ డిసిపి శీరీష, ట్రాఫిక్ డిసిపి శివమ్ ఉపాధ్యాయ, అదనపు డిసిపి సత్యనారాయణ, ఇబ్రహీంపట్నం ఎసిపి కెవిపి.రాజు, ఎసిపి హుస్సేన్ నాయుడు పాల్గొన్నారు.

## 2027 డిసెంబర్ వరకు అందుబాటులోకి ఉస్మానియా ఆసుపత్రి

### రహదారులు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్



ప్రజాపక్షం/హైదరాబాద్: ఉస్మానియా జనరల్ ఆసుపత్రి భవన నిర్మాణం 2027 డిసెంబర్ వరకు అందుబాటులోకి తీసుకురావాలని రహదారులు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఆసుపత్రి నిర్మాణ పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. గ్రీన్ ఛానల్‌లో అన్ని అనుమతులు ఇస్తామని, ఇదే వేగాన్ని నిర్మాణంలో కొనసాగించాలని సూచించారు. నిర్మాణ సంస్థ ఎంఇఐఎల్ ప్రతినిధులు, రహదారులు భవనాలశాఖ ఉన్నతాధికారులు, జిహెచ్‌ఎంసి, ఆరోగ్య, విద్యుత్ శాఖ ఇతర ఉన్నతాధికారులతో వికాస్ రాజ్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఎంఇఐఎల్ ప్రాజెక్ట్ విభాగం అధ్యక్షులు కె.గోవర్ధన్ రెడ్డి, ఉస్మానియా ఆసుపత్రి ప్రాజెక్ట్ చీఫ్ జనరల్ మేనేజర్ జనరల్ వెనిగళ్ల శ్రీనివాస్, జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, రహదారులు భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి పి.ప్రావీణ్య, సిఇజి రాజేశ్వర్ రెడ్డి, జిహెచ్‌ఎంసి జోనల్ కమిషనర్ బి.సంతోష్, టిజిఎస్‌పిడిసిఎల్ సిఎండి జితేష్ వి పాటిల్, మెడికల్ ఎడ్యుకేషన్ అదనపు డైరెక్టర్ డాక్టర్ ఎన్.వాణి తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్‌లో కొత్త అధ్యాయానికి నాంది

ప్రజాపక్షం/హైదరాబాద్: తెలంగాణ క్రికెట్‌కు కొత్త అధ్యాయానికి నాంది పలుకుతూ, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ టి20 లీగ్ ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. బంజారాహిల్స్‌లోని పార్క్ హయత్‌లో జరిగిన ఈ ఈవెంట్‌కు క్రికెట్ ప్రముఖులు, అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ తెలంగాణ టి–20 లీగ్ ద్వారా యువ ప్రతిభకు పెద్ద వేదిక లభించడంతో పాటు రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధికి ఇది కీలక మలుపు అవుతున్నారు. స్థానిక ఆటగాళ్లకు అవకాశాలు కల్పించడం, ప్రతిభను వెలికితీయడం ఈ లీగ్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అలాగే ఈ లీగ్ ద్వారా తెలంగాణ క్రికెట్ ప్రతిష్ఠను పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. భవిష్యత్తులో ఈ టోర్నీని ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిజిపి సివి.ఆనంద్, సినీ హీరో వెంకటేష్, జయేష్ రంజన్, ఎమ్మెల్యే వినోద్, అంబటి రాయుడు, జీవన్‌రెడ్డి, నవీన్‌రావు తదితరులు పాల్గొని తెలంగాణ టి–20 లోగోను ఆవిష్కరించారు.

## ప్రజా సమస్యలు వెలికి తీయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకం



ప్రజాపక్షం/ఫరూక్‌నగర్: ప్రజా సమస్యలను వెలికి తీయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని టియుడబ్ల్యుజె (ఐజెయు) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ధన్నారం రమేష్ అన్నారు. బుధవారం షాద్‌నగర్ పట్టణంలోని దేవీ గ్రాండ్ హోటల్‌లో టియుడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా కార్యదర్శి ధన్నారం రమేష్ జన్మదినం సందర్భంగా టియుడబ్ల్యుజె (ఐజెయు) ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) డివిజన్ అధ్యక్షుడు బూర్గుల ఫణీంద్ర, ప్రధాన కార్యదర్శి నీరటి శివకుమార్, ఇలియాస్, అల్వాల దర్శన్ గౌడ్, జర్నలిస్టులు సమీ, జగన్, రమేష్, రత్నం, ఎం.అనిల్ కుమార్‌గుప్తా, వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్‌ల జారీలో నిబంధనలు పాటించాలి

### కలెక్టర్ సి.నారాయణరెడ్డి



ప్రజాపక్షం/రంగారెడ్డి: అక్రిడిటేషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని, నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. బుధవారం నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టరెట్ కార్యాలయంలో కలెక్టర్ సి.నారాయణరెడ్డి సమావేశం నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన డిస్ట్రిక్ట్ మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారందరికి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, 252 జిఒకు అనుగుణంగా నియమ,నిబంధనలు పాటించాలని తెలిపారు. అక్రిడిటేషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని, జిఒ అనుగుణంగా నియమ నిబంధనలు పాటించాలని, ఎప్పటికప్పుడు కమిటీ సభ్యులతో అన్నివిషయాలు చర్చించి ముందుకు వెళ్లాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం కమిటీ సభ్యులు కలెక్టర్‌కు శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. సమావేశంలో డిపిఆర్ఒ బాలేశ్వరి, డిస్ట్రిక్ట్ మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు కె.శ్రీకాంత్ రెడ్డి, శేఖర్ ఉప్పరి, సయ్యద్ ఇక్రముల్లా హుస్సైని, అన్నవరపు శేఖర్ బాబు, మహ్మద్ సిరాజ్,గంజి ప్రదీప్ కుమార్, సిహెచ్.రాంరెడ్డి, ఎం.శ్రీనివాస్, యు.శివ కుమార్, రొయ్యల రాజు, ఎఇఐఇ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## 'పది' ఫలితాల్లో నాగార్జున ప్రభంజనం



### విద్యార్థులను అభినంధించిన విద్యాసంస్థల చైర్మన్ విఠల్‌రెడ్డి

ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ః పది పరీక్ష ఫలితాల్లో నాగార్జున విద్యా సంస్థల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని పాఠశాల విద్యాసంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసే పది పరీక్ష ఫలితాల్లో తమ విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు పాఠశాల చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ విఠల్‌రెడ్డి మాట్లాడుతూ పది పరీక్షల్లో 570కు పైగా మార్కులు సాధించిన 65 మంది విద్యార్థులకు వనస్థలిపురంలో జరిగిన కార్యక్రమంలో పుష్పగుచ్ఛాలు బహుకరించి అభినందించారు. 590కి పైగా నలుగురు, 580కి పైగా 29 మంది, 570కిపైగా 65 మంది, 560కిపైగా 129 మంది, 550కి పైగా 188 మంది, 540కిపైగా 297 మంది విద్యార్థులు మంచి మార్కులు సాధించారని ఆయన పేర్కొన్నారు. పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, ప్రతి విద్యార్థిపై వ్యక్తి గత శ్రద్ధ పెట్టడంతోనే మంచి ఫలితాలు వచ్చాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ జి.రజిని విఠల్‌రెడ్డి, సిఎఒ ఎ.శేషారావు, అకాడమిక్ డీన్ ఎస్.రాజశేఖర్, ప్రిన్సిపాల్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భూ భారతి భూ సర్వేతో రైతుల సమస్యలు పరిష్కారం

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

ప్రజాపక్షం/షాబాద్: భూభారతి భూసర్వేతో రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని తిర్మాలపూర్ గ్రామంలో భూ భారతి భూ సర్వే కార్యక్రమం జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ఎలుగంటి మధుసుదన్ రెడ్డి, జిల్లా సర్వే అధికారి రాంరెడ్డిలతో కలిసి మండల రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతుల సమస్యలు శాశ్వతంగా పరిష్కారించేందుకు తెలంగాణ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నట్లు వివరించారు. జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ఎలుగంటి మధుసుదన్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యలు పరిష్కారించేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం భూభారతి భూ సర్వే కార్యక్రమం చేపట్టిన్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డివిజన్ సర్వేయర్ రత్నాకర్, తహసీల్దార్ అన్వర్, గుడిమల్కాపూర్ వైజ్‌చైర్మన్ చంద్రశేఖర్, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు ప్రభాకర్‌రెడ్డి, స్వరూప, సబిత, లావణ్య, నాయకులు కుమ్మరి చెన్నయ్య, శ్రీనివాస్ రెడ్డి, గౌరీశ్వర్, రాఘవేందర్, సుబాన్ రెడ్డి, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.





## ఎన్నికల పనులు సమర్థవంతంగా నిర్వహించాలి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్

**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** ఎన్నికలకు సంబంధించి పనులను సమర్థవంతంగా నిర్వహించాలని ఎంఎంసి మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ బూత్ లెవల్ అధికార్లకు సూచించారు. జిల్లాలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ పనుల పరోగతిని ఆయన పటేల్‌నగర్, ఓల్డ్ మల్కాజిగిరి ప్రాంతాల్లో పర్యటించి పర్యవేక్షించి స్థానిక సమస్యల గురించి అడిగి తెల్సుకొన్నారు. ప్రాథమిక ఓటర్ల జాబితాను ప్రస్తుత ఓటర్ ఐడి మ్యాపింగ్‌తో పరిశీలించి సరైన డేటా ధృవీకరణ, ప్రోజనీ మ్యాపింగ్ సక్రమంగా జరుగుతోందని నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్ఓ దయానంద్, సూపర్వైజర్ వివేక్, బిఎల్ఓలు వసంతి, సుమలత తదితరుల పాల్గొన్నారు.




## కార్మికుల హక్కుల కోసం పోరాటానికి ప్రతీకగా 'మే డే'

### సిపిఐ కూకట్‌పల్లి మండల కార్యదర్శి కృష్ణ

**ప్రజాపక్షం/కూకట్‌పల్లి :** ప్రపంచ కార్మిక పర్వదినమైన మేడేను ఘనంగా నిర్వహించి జయప్రదం చేయాలని బుధవారం సిపిఐ కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శ్రీశ్రీ నగర్ ఎఐటియుసి కార్యాలయం వద్ద ఆయన మాట్లాడుతూ కార్మిక శక్తిని యజమానులు దోపిడి చేస్తున్న ఈ కాలంలో కార్మికులు రోజుకు 18 గంటల పాటు శ్రమిస్తూ తమ కుటుంబాలతో గడపలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. దోపిడికి వ్యతిరేకంగా 1886లో అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు మొదటిసారిగా సమ్మె చేపట్టారని, ఆందోళనలను అణచివేయడానికి యజమానులు కార్మికులపై కాల్పులు జరిపి అనేకమందిని బలి తీసుకున్నారని గుర్తు చేశారు. ఆ త్యాగాల రక్తంతో ఎర్రజెండా పుట్టిందని తెలిపారు. మేడే కార్మికుల హక్కుల కోసం పోరాటానికి ప్రతీకగా నిలుస్తుందని, కార్మికులు ఐక్యంగా నిలిచి తమ హక్కులను సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కె.మనోచారి, గంగన్న , రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## భాష్యం విద్యా సంస్థల విజయభేరి

**ప్రజాపక్షం/చర్లపల్లి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎస్ఎస్‌సి ఫలితాల్లో డాక్టర్ ఏఎస్‌రావు నగర్ భాష్యం విద్యార్థులు తమ సత్తా చాటారు. ఎం షణ్ముఖ ప్రియా 588,జి హర్షిక 588, ఏ రుతికారెడ్డి 586, సాయిదీక్షిత 586, మొత్తం 55 విద్యార్థులు 550కి పైగా మార్కులు,139 మంది విద్యార్థులు 500కి పైగా మార్కులు సాధించారు.భాష్యం విద్యా సంస్థల చైర్మన్ రామకృష్ణ,వైస్‌చైర్మన్ హనుమంతురావు,ఎండి సాకేత్రామ్,సిఇఓ చైతన్య,మార్కండేయులు,ప్రిన్సిపల్ అమరేశ్వర్,వనిత,స్వాతి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.



## స్నేక్ పార్క్ ప్రాంతం సందర్శన

**ప్రజాపక్షం/దుండిగల్ :** దుండిగల్ సర్కిల్ బౌరంపేట్ లోని స్నేక్ పార్క్ స్థలాన్ని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వేణుమాధవ రావు తో కలసి బోరంపేట్ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పార్క్ ప్రాంతాన్ని పరిశీలించి త్వరలోనే చర్యలు తీసుకొని వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్.వి సురేందర్ రెడ్డి, ధర్మారెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, ఫారెస్ట్ రేంజ్ అధికారులు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## విధులకు వెళ్ళిన యువకుడు అదృశ్యం



**ప్రజాపక్షం/జవహర్ నగర్ :** ఇంటి నుంచి విధులకు వెళ్ళిన ఓ యువకుడు అదృశ్యమయ్యా డు. ఈ ఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో సైదులు తెలిపిన కథనం ప్రకారం... జవహర్ నగర్ పరిధిలోని బాలాజీనగర్సీ పీఐకాలనీలో యాప్రాల్ ఆనంద్ కుటుంబసభ్యులతో కలిసి నివసిస్తున్నారు. ఆనంద్ చిన్న కుమారుడు యాప్రాల్ తరుణ్(31) ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. ఈ నెల 26న విధులకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్ళి ఇంత వరకు తిరిగి రాలేదు. దీంతో తరుణ్ ఆచూకి కోసం పనిచేస్తున్న ఆఫీసులో వాకాబు చేసిన, బంధువుల వద్ద వెతికి సమాచారం లభించలేదు. ఈ మేరకు తండ్రి ఆనంద్ జవహర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కారు ఢీ కొని వ్యక్తి మృతి

**ప్రజాపక్షం /పరిగి :** పట్టణంలోని రోడ్డు పై నడుచుకుంటే వెళ్తున్న ఓ వ్యక్తినీ వెనుక నుంచి కారు డీకొట్టడంతో వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందిన సంఘటన పరిగి పోలీస్‌స్టేషన్ పరిధిలో నిబహర్ పేట్ చౌరస్తాలో చోటుచేసుకుంది. స్థానిక సమాచారం మేరకు ఘటనా స్థలనికిచేరుకున్న పోలీసులు ,పోస్టుమార్టం నిమిత్తం పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులుస్థానికులు తెలిపినవివరాల ప్రకరం కారు అతివేగంగా వచ్చి పాదచారుడు నిడీకొట్టడంతో మృతి చెందినారులని తెలిపారు. కేసునమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## దమ్మాయిగూడలో ఎంఎంసి కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డి పర్యటన



**ప్రజాపక్షం/చర్లపల్లి:** కీసర సర్కిల్ పరిధిలోని దమ్మాయిగూడ డివిజన్‌లో మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డి విస్తృతంగా పర్యటించారు. దమ్మాయిగూడ డివిజన్ పరిధిలోని ఓల్డ్ దమ్మాయిగూడ, నర్సయ్య కాలనీ, ఎంఎల్ఆర్ కాలనీ, చంద్రపురి కాలనీ,కార్మిక నగర్ కాలనీలలో పర్యటించి శానిటేషన్ పనులు నిర్వహణ,వీధి దీపాల సమస్య, చిల్డ్రన్ పార్కు,ఆస్తి పన్ను వసూలు,నిర్మాణంలో ఉన్న బిల్డింగ్‌లను పరిశీలించారు.అనంతరం పలు కాలనీవాసులతో కలసి సమస్యలు,చంద్రపురి కాలనీలో,కార్మికనగర్‌లో డ్రైనేజీ పనులు పరిశీలించి సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో డిసి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జీడిమెట్ల సర్కిల్‌లో సిఎంసి కమిషనర్ సృజన పర్యటన



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని జీడిమెట్ల సర్కిల్‌లో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ జి.సృజన పర్యటించారు. సర్కిల్ పరిధిలోని 284 డివిజన్ గణేశ్ నగర్‌లో వన్ వార్డ్ ఎవరీ డే ఇంట్రా టివ్ విత్ పబ్లిక్ కార్యక్రమంలో భాగంగా కమిషనర్ సృజన పాపయ్య యాదవ్ నగర్‌లోని రెయిన్ బో స్కూల్‌లో స్థానికులతో సమావేశం నిర్వహించి స్థానికంగా నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణలో 55వ రోజు కమిషనర్ పర్యటించారు. స్థానికుల నుండి తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జీడిమెట్ల సర్కిల్ అధికారులు పాల్గొన్నారు.

## పాత్రికేయులకు ప్రభుత్వం సముచిత గౌరవం కల్పించాలి

### ఎంపి ఈటల



**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి :** సమాజం లోని సమస్యలను ఎప్పటికప్పుడు వెలికితీస్తూ సమాజ శ్రేయస్సు కోసం రేయింబవళ్లు పాటు పడుతున్న పాత్రికేయ వృత్తిలో ఉన్న వారందరికి ప్రభుత్వ సముచిత గౌరవం కలిపిస్తూ అవసరమైన మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమీపంలో అద్దె భవనంలో పాత్రికేయులు ఏర్పాటు చేసుకొన్న జిల్లా ప్రెస్ క్లబ్ కార్యాలయానికి ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి చెందిన వందలాది ఎకరాల స్థలాలు కబ్జాకు గురవుతున్నా పట్టించుకోని ప్రభుత్వం సమాజంలో కీలక పాత్ర వహించే పాత్రికేయులకు అవసరమైన ప్రెస్‌క్లబ్‌కు వంద గజాల స్థలాన్ని కేటాయించటంలో నిర్లక్ష్య ం వహిస్తూ మీనమేషాలు లెక్కించటం పట్ల మండిపడ్డా రు. ప్రభుత్వ పథకాలన్నిటిని ప్రజల్లోకి తీసుకొని వెళ్లి సక్రమంగా అందించటం ద్వారా సత్ఫలితాలు సాధించటంలో పాత్రికేయులు ఇస్తున్న సమాచారమే అన్న విషయాన్ని మరువవద్దన్నారు.మేడ్చల్ అసెంబ్లీ కాంటెస్టెడ్ అభ్యర్థి, బిజెపి సీనియర్ నేత ఏనుగు సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రెస్‌క్లబ్‌కు స్థలం కేటాయిస్తే భవన నిర్మాణానికి తాము ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ఆర్‌టిఏ కమిటి సభ్యుడు, కాంగ్రెస్ సీనియర్ నేత బీమిడి జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ తమ పార్టీ తరపున కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని మంజూరు చేసేందుకు ప్రభుత్వ పక్షాన కృషి చేస్తానన్నారు. .జిల్లా మార్కెటింగ్ కమిటి చైర్మన్ నర్సింలు జాదవ్ మాట్లాడుతూ పాత్రికేయులకు అవసరమైన ఎలాంటి సహకారమైనా తాము అందిస్తామని హామీ ఇచ్చారు.

ప్రభుత్వ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జి.వినోద్‌కుమార్ మాట్లాడుతూ కలెక్టరేట్ సమీపంలో ప్రెస్‌క్లబ్ ఏర్పాటు ఇతర సంఘాలకు ఆదర్శమన్నారు. టిఎన్‌టిఓ జిల్లా అధ్యక్షుడు రవి ప్రకాష్ మాట్లాడుతూ ప్రెస్‌క్లబ్‌ను కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు కాకపోవటం పత్రికా స్వేచ్ఛను హరించటమే అని ఆవేదన వ్యక్తం చేసారు. టియుడబ్ల్యుజె రాష్ట్ర కోశాధికారి మోతే వెంకటరెడ్డి, యూనియన్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, టియుడబ్ల్యుహెచ్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, బిజెపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, జిల్లా డిపిఆర్ఓ స్వర్ణలత, ఐ అండ్ పిర్ డిఈ నాగాంజలి, జిల్లా ప్రెస్‌క్లబ్‌కు చెందిన రవిచంద్ర, రవీందర్, యు రామారావు, రవికిరణ్‌రెడ్డి, కృష్ణ, బాల్‌రెడ్డి, రామకృష్ణ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మేడ్చల్ జిల్లా 95.24% ఉత్తీర్ణత

### బాలికలదే పై చేయి

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** బుధవారం విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మేడ్చల్ జిల్లాలోని 896 ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో 92.59 శాతం ఫలితాలతో రాష్ట్రంలో 24వ స్థానం దక్కించుకొంది. పరీక్షకు హాజరైన 48855 మంది విద్యార్థుల్లో 46531 మంది ఉత్తీర్ణులయ్యారు. ఫలితాల్లో బాలుర కంటె బాలురే అధిక శాతంగా ఉత్తీర్ణత సాధించారు. హాజరైన 23462 మంది బాలికల్లో 22576 మంది 96.22 శాతంతో బాలురను అధిగమించారని జిల్లా విద్యా శాఖాధికారిణి విజయకుమారి తెలిపారు.గతేడాది జిల్లాలో కేవలం 90.76 శాతమే ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 28వ స్థానం రాగా ఈ సారి 24వ ర్యాంక్ సాధించిందన్నారు. పరీక్షల్లో ఫెయిలయిన వారెవరూ అధైర్య పడవద్దని, జూన్‌లో జరిగే అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించవచ్చని, దీని వల్ల విద్యా సంవత్సరం నష్ట పోవటం జరుగదని, ఫెయిలయిన విద్యార్థులు మరింత పట్టుదలతో చదివి ఉత్తీర్ణులు కావాలని డిఈఓ సూచించారు.



## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/ఘట్‌కేసర్ :** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ పూర్తిగా అవగాహన కలిగివుండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి శారద అన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘట్‌కేసర్ సర్కిల్ లోని అగాపే హోమ్‌లో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పోచారం ఐటీ కారిడార్ సీఐ కనకయ్య గౌడ్,జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఇంతియాజ్ రహీంలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఐ కనకయ్యగౌడ్ మాట్లాడుతూ సైబర్ నేరాలకు గురైనప్పుడు హెల్ప్‌లైన్ నెంబర్ 1903 కు డయల్ చేసి సమాచారం అందించాలన్నారు.ప్రస్తుతం రోజు రోజుకు పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగియుండి బంధువులకు స్నేహితులకు ప్రజలకు వివరించాలన్నారు.బాలల పరిరక్షణ అధికారి ఇంతియాజ్ రహీం మాట్లాడుతూ సైబర్ క్రైమ్ విభాగం అధికారులు ప్రజలకు జాగ్రత్తలు తీసుకోవాలని అనుమానాస్తత ఫోన్ కాల్స్‌కు స్పందించకూడదని వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలను ఎవరికి చెప్పకూడదని హెచ్చరించారు.ఏదైనా మోసం జరిగినట్లుయితే సమీపంలోనే పోలీస్‌స్టేషన్ లేదా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కి సమాచారం ఇచ్చినట్లుయితే సంబంధిత అక్కౌంట్లను బ్లాక్ చేయడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ చంద్ర శేఖర్, నారపల్లి మెడికల్ ఆఫీసర్ భాగ్యశ్రీ,సెక్టార్ ఎస్సై శివ కృష్ణ,అగాపే హోం జనరల్ మేనేజర్ శ్రీనివాస్‌రావు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది,అంగన్వాడీ,టీచర్స్,ఆశవర్కర్స్,తదితరులు పాల్గొన్నారు,

## చింతల్ త్రివేణి విద్యా సంస్థల విజయ దుంధుభి



**ప్రజాపక్షం/కుత్బుల్లాపూర్ :** పదవ తరగతి ఫలితాల్లో చింతల్ బ్రాంచ్ త్రివేణి విద్యా సంస్థలు అద్భుత విజయాన్ని సాధించాయి. విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి సంస్థకు కీర్తి ప్రతిష్టలు తీసుకువాచ్చరు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల నిబద్ధత, క్రమశిక్షణతో కూడిన బోధన ఈ విజయానికి కారణమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఈ ఫలితాల్లో పలువురు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. చరణ్ తామిరి, నిత్యశ్రీ మాదంశెట్టి ఇద్దరూ 600కి 581 మార్కులు సాధించగా, రూపశ్రీ మాదంశెట్టి 581, రూపశ్రీ లక్ష్మినాగ సాయి బుసం 580, శ్రావణి 578, వినీత్‌రెడ్డి ఎద్దండి 577, గీతిక బిట్ల 576, తేజేశ్వర్ కంటే 576, చైతన్య కిశోర్ బల్లి 575, గణేష్ సాయి సాత్విక్ యలక 572 మార్కులు సాధించారు. ఈ విజయంపై పాఠశాల ప్రిన్సిపల్ శివ కీర్తన హర్షం వ్యక్తం చేస్తూ, విద్యార్థుల అంకితభావానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఫలితాల అనంతరం పాఠశాల ప్రాంగణంలో సంబరాలు అంబరాన్నంటాయి. విద్యార్థులను ఘనంగా సన్మానిస్తూ మిఠాయిలు పంచి, ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్ఓ వెంకటరావు, సిఎస్ఓ సుబ్బారావు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు

### కలెక్టర్ దీపక్ తివారి



**ప్రజాపక్షం/వికారాబాద్:** జిల్లా వ్యాప్తంగా పెట్రో ల్ డిజిల్ కొరత లేకుండా వాహనదాలకు,ప్రజలకు ఇబ్బందులుకలగకుండా ముందస్తు చర్యలుతీసుకుంటున్నామనిజిల్లా కలెక్టర్ దీపక్‌తివారిఅన్నారు. బుదవారం పెట్రోల్ పంపుల యాజమాన్యంతోజిల్లా కలెకటర్ సమీక్షసమావేశం నిర్వహించారు. అన్ని పంపులవద్ద పెట్రోల్, డిజిల్ సరఫరా ,ధరలప్రదర్శన ,వినియోగదారులకు అందిస్తున్న సేవలనాణ్యతపై జిల్లా కలెక్టర్ యాజమాన్యలతో సమిక్ష నిర్వహించారు. ఇందన సరఫరా నిరంతర ంగా అందుబాటులోఉండేలా చర్యలు తీసుకోవాలని .స్టాక్ లోపాలు లేకుండాజాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్నపెట్రోల్ పంపుల వద్ద ,తహసీల్దార్ ,పోలీస్ సిబ్బంది పర్యవేక్షణచేయాలని అధికారులకు అదేశించారు. వినియోగదారులకు మర్యాద పూర్వకంగా సేవలు అందించాలని అన్నారు. జిల్లాలో ఎటువంటి కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి రాములునాయక్ , సుదర్శన్,వెంకట్‌రెడ్డితదితరులు పాల్గోన్నారు.

## లాల్‌గడిమలక్‌పేట, కేశవరం, కేశ్వాపూర్ పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత

* పదవ తరగతిలో మండల టాపర్‌గా రోషిణి



**ప్రజాపక్షం/శామీర్‌పేట:** పదవ తరగతి పరీక్షల్లో ఉమ్మడి శామీర్‌పేట మండల టాపర్‌గా పొన్నాల్ జిల్లా పరిషత్ హైస్కూల్ కు చెందిన పి రోషిణి(573) మార్కులు సాదించి మండల టాపర్‌గా, జిల్లాలో 5వ స్థానంలో నిలిచింది. మజీద్‌పూర్ జడ్పి స్కూల్‌కు చెందిన బి చిన్మయి (556) మార్కులు సాదించి ద్వితీయ స్థానంలో నిలిచింది. లాల్‌గడిమలక్‌పేట జడ్పి స్కూల్‌లో మొత్తం విద్యార్థులు 52 మంది పరీక్షలు రాయగా మొత్తం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. దీంతో వంద శాతం ఉత్తీర్ణత సాదించిన పాఠశాలలో లాల్‌గడిమలక్‌పేట నిలిచింది. శామీర్‌పేట మండలంలో మొత్తం 366 మంది పరీక్షలు రాయగా 349 మంది విద్యార్థులు ఉత్తీర్ణత చెందారు. శామీర్‌పేట మండలంలో మొత్తం 95 శాతం ఉత్తీర్ణత సాదించామని మండల విద్యాదికారి కమలాకర్ తెలిపారు. మొదటి, ద్వితీయ, స్థానాలను సాదించిన విద్యార్థులు రోషిణి, చిన్మయిని అలాగే వంద శాతం ఉత్తీర్ణత సాదించిన లాల్‌గడిమలక్‌పేట విద్యార్థులను, పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్ ప్రభాకర్‌ను, ఉపాధ్యాయులను ఎంఇఒ కమలాకర్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

**మూడుచింతలపల్లి మండలంలో..**

మూడుచింతలపల్లి మండలంలో మొత్తం విద్యార్థులు 229 మంది పరీక్షలు రాయగా 216 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 94 శాతం ఉత్తీర్ణత సాదించామని ఎంఇఒ బాగ్యమణి తెలిపారు. కాగా లక్ష్మాపూర్ జడ్పి హైస్కూల్ లో లింగాపూర్ తాండకు చెందిన కె హరిక(547) మార్కులు సాదించి మండల టాపర్‌గా నిలిచింది. అలాగే కొల్తూర్ జడ్పి పాఠశాలకు చెందిన పూరెల్లి మనస్విని(546) మార్కులు సాధించి మండలంలో ద్వితీయ స్థానంలో నిలిచింది. డిసంధ్య(540) సాదించి తృతీయ స్థానంలో ఉండగా, వి ఆశ్రిత(530) మార్కు లు సాదించి నాలుగవ స్థానంలో నిలిచింది. మండలంలోని అనంతారం, కేశ్వాపూర్ పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాదించారు. ఈ సందర్భంగా మండల విద్యాదికారి బాగ్యమణి విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## మహనీయుల జాతరను విజయవంతం చేద్దాం

### జాతర కమిటి సభ్యులు బి.శివరాజ్, ఎన్.జాన్

**ప్రజాపక్షం/నవాబుపేట:** చేవెళ్ల మండల కేంద్రంలో మహనీయుల జాతర కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు సాయంత్రం 4 గంటలకు మహనీయుల జాతరను ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా గౌత మ బుద్ధుడు, మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బసవేశ్వర స్వామి, బాబు జగ్జీవన్ రామ్, వంటి మహనీయులను స్మరించుకుంటూ ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. టీ.జీ.ఆర్. గార్డెన్స్, వికారాబాద్ రోడ్, చేవెళ్ల మండల కేంద్రం, రంగారెడ్డి జిల్లాలో ఈ వేడుకలు జరగనున్నాయి. మహనీయుల ఆశయాలను యువతకు పరిచయం చేయడం, సామాజిక సమానత్వం, విద్య, స్వాభిమాన భావాలను పెంపొందించడం ఈ జాతర ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.మహనీయుల జీవితాలు, వారి సేవలను స్మరించుకుంటూ యువతకు ప్రేరణ కలిగించేలా ముఖ్య అతిథులు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య,వక్తులు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు,కళాకారులతో సభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ జాతరలో భాగంగా పూలమాలలతో నివాళులు, అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ భూములు అన్యాక్రాంతానికి గురికానివ్వం



**ప్రజాపక్షం/దుండిగల్ :** బోరంపేట్ ప్రభుత్వ భూమి పోరాటంలో యథాస్థితిని కొనసాగించాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని నాయకులు ఆకుల సతీష్ పేర్కొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ, బౌరంపేట గ్రామ పరిధిలోని సర్వే నెం.166/9/2లో ఉన్న సుమారు ఎకరాలు 438 గుంటల భూమికి సంబంధించి జరుగుతున్న అక్రమ సబ్ డివిజన్ మరియు రెవెన్యూ రికార్డుల్లో మార్పులపై హైకోర్టును ఆశ్రయించామనీ ఈ విషయాన్ని పరిశీలించిన న్యాయస్థానం, సంబంధిత అధికారుల చర్యలపై ప్రశ్నలు లేవనెత్తుతూ, ప్రైవేట్ ప్రతివాదులకు నోటీసులు జారీ చేయడంతో పాటు, తదుపరి విచారణ వరకు భూమి విషయంలో స్టేటస్కో కొనసాగించాలని ఆదేశించిందనీ అన్నారు. ఈ ఆదేశం వల్ల భూమిపై ఎలాంటి కొత్త మార్పులు, రిజిస్ట్రేషన్లు లేదా రికార్డు మార్పులు చేయరాదనీ. ఇది న్యాయం కోసం పోరాడుతున్న మాకు ఒక తాత్కాలిక ఉపశమనం కలిగిందని, భూమి సంబంధిత వ్యవహారాలలో పారదర్శకత, చట్టబద్ధత పాటించాలనీ అక్రమ చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యతిరేకిస్తామనీ మరియు చట్టపరమైన పోరాటాన్ని కొనసాగిస్తామని అన్నారు దుండిగల్ సర్కిల్ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి మరియు ఆంజనేయులు పేర్కొన్నారు.

## పిడుగుపాటుకు ఒకరు మృతి

**ప్రజాపక్షం/తాండూరు:** పిడుగు పడి ఒకరు మృతి చెందగా మరో ఇద్దరు వ్యక్తులకు గాయాలపాలైన ఘటన వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల పరిధి కొండాపూర్ గ్రామంలో బుదవారం జరిగింది. వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల పరిధిలోని కొండాపూర్ గ్రామానికి చెందిన కోడి ఆనందం, ఏర్పుల వెంకటయ్య, నీరేటి నర్సిములు ముగ్గురు కలసి మద్యాహ్నం సమయంలో మేకలను మేపడానికి గాను పోలాల వద్దకు వెళ్ళారు. అకస్మాతుగా ఇదూరు గాలులతో పాటు గాలి వానతో మెరుపులు రావడంతో గ్రామానికి చెందిన మొగులమ్మ పొలం వద్ద ఉన్న చింత చెట్టు కిందకు చేరుకున్నారు. చింత చెట్టుకింద ఉన్న వీరిపై భారి శబ్దంతో మెరులుగులతో పిడుగు పడిదంది. ఈ ఘటనలో కొండాపూర్ గ్రామానికి చెందిన కోడి ఆనందం అక్కడిక్కడే మృతి చెందగా ఏర్పుల జాని కాళు చేతులు విరిగి పోగ నీరేటి నర్సిములు కాళు చేతులు పడిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**ప్రజాపక్షం/జవహర్ నగర్:** గుర్తు తెలియని ఒక వ్యక్తి మృతదేహం లభ్యమైంది. ఈ ఘటన జవహర్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో సైదులు తెలిపిన కథనం ప్రకారం... దమ్మాయిగూడలోని పద్మశాలిటౌన్షిప్ సమీపంలో గుర్తు తెలియని మగ వ్యక్తి పడి ఉన్నాడని ఈ నెల 28న స్థానికులు 100కు డయల్ చేశారు. వెంటనే పోలీసులు ఘటన స్థలానికి వెళ్ళి చూడగా అపస్మారక స్థితిలో పడి కనిపించాడు. 108 అంబులెన్స్కు ఫోన్చేయగా, సిబ్బంది వచ్చి పరీక్షించగా అప్పటికే మృతి చెందాడని తెలిపారు. గత కొంత కాలం గా భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నాడని స్థానికులు తెలిపారు. మృతుడు 40–45ఏళ్ళ వయస్సు ఉంటాడని పేర్కొన్నారు. మృతదేహాన్ని గాంధీ దవాఖానాకు తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నా రు.

## లిక్కర్ మార్ట్ యజమానిపై దాడి నిందితులు అరెస్టు...రిమాండ్



**ప్రజాపక్షం/చర్లపల్లి:** లిక్కర్ మార్ట్ యజమానిపై దాడి చేసిన నలుగురిని కుషాయిగూడ పోలీసులు అరెస్టు చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏఎస్ రావు నగర్ మాంగళ్య షాపింగ్ మాల్ సమీపంలోని జెపి లిక్కర్ మార్ట్‌లో ఇటీవల యజమాని ఐన సుదర్శన్‌రెడ్డి(39)ని నలుగురు వ్యక్తులు షేక్ న్యమతుల్లా,వడ్లూరి జయకృష్ణ, నీలం ఉపేందర్,గంగాపురం నరేష్‌లపై కేసు నమోదు చేసి బాధితుడి రిపోర్ట్ ఆధారంగా దర్యాప్తులో భాగంగా పోలీసులు పట్టుకుని అరెస్టు రిమాండ్ తరలించారు.

